మా అక్షరాలు - నిజాల నిప్పుకణికలు

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి : 5 పేజీలు - 8
సంచిక : 50 వెల - రూ 5:00

Email: prajamantalu@gmail.com www.prajamantalu.com ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnaga Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yada



## నేడు సీబీఎస్ఈ పరీక్షల ఫలితాలు

న్యూఢిల్లీ, (ప్రజా మంటలు): ఐసీఎస్ఈ పదో తరగతి, ఐఎస్సీ 12వ తరగతి ఫలితాల విడుదలకు ముహూర్తం ఖరారైంది. నేడు ఉదయం 11 గంటలకు ఈ ఫలితాలను విడుదల చేయనున్నట్లు కౌన్సిల్ ఫర్ ది ఇండియన్ స్కూల్ ఆఫ్ సర్టిఫికెట్ ఎగ్జామినేషన్స్ బోర్డు ఆదివారం వెల్లడించింది. విద్యార్థులు తమ ఫలితాలను తీవబబీశ్రీబిబ.ఇతిబఇవ.నీతీణ వెబ్‌సైట్‌లో చెక్ చేసుకోవచ్చని తెలిపింది.ఐసీఎస్ఈ పదో తరగతి పరీక్షలు మార్చి 28తో; ఐఎస్సీ 12వ తరగతి పరీక్షలు ఏప్రిల్ 13తో ముగిశాయి. మూల్యాంకనం పూర్తి చేసిన అధికారులు ఫలితాలను సిద్ధం చేశారు. విద్యార్థులు తమ యూఐడీ, ఇండెక్స్ నంబర్‌లతో పాటు క్యాప్చా కోడ్‌ను ఎంటర్ చేసి ఫలితాలను పొందొచ్చు. ఈ పరీక్షలను దాదాపు 2.5 లక్షల మంది విద్యార్థులు రాశారు.లక్షలాది మంది విద్యార్థులు ఆసక్తిగా ఎదురుచూస్తోన్న సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (అబాఇ) 10, 12వ తరగతి పరీక్షలనుమే 20 తర్వాతే వెల్లడించే అవకాశం ఉన్నట్లు బోర్డు అధికారులు ఇటీవల స్పష్టం చేశారు.

# కేంద్రంలో కూడా ప్రజాప్రభుత్వం.. ఏర్పాటు చేస్తాం

### - బడుగుల రిజర్వేషన్ 50శాతం దాటిస్తాం

- రాజ్యాంగాన్ని పరిరక్షిస్తాం
- కేంద్రంలో అధికారంలోకి రాగానే ఉపాధి హామీ కింద రోజుకు రూ.400
- నిరుద్యోగులకు పక్కాగా ఉద్యోగం వచ్చే విధంగా ప్రణాళిక
- కొలువులో చేరాక సంవత్సరంలో లక్ష రూపాయలు ఖాతాల్లో వేస్తాం
- నిర్మల్,గద్వాల సభల్లో రాహుల్ గాంధీ
- ఆరులో ఐదు గ్యారెంటీలు అమలు చేశాం
- పాలమూరు- రంగారెడ్డి పూర్తికి కాంగ్రెస్‌కు అండగా నిలబడాలి
- ఆగస్టులోపు ఆరునూరైనా రుణమాఫీ చేస్తాం
- అదిలాబాద్ జిల్లాను దత్తత తీసుకుంటాం
- అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తాం..ఓట్టేసి చెబుతున్నా..
- ఈ ఎన్నికలు తెలంగాణ వర్సెస్ గుజరాత్‌గా మారాయి
- 13న జరిగే ఫైనల్స్‌లో ప్రజలందరూ బీజేపీని ఓడించాలి

**- సీఎం రేవంత్ రెడ్డి**



నిర్మల్ (ప్రజా మంటలు): రాజ్యాంగాన్ని ధ్వంసం చేయడానికి బీజేపీ నాలుగు వందల సీట్లు అడుగుతున్నదని,బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ కోరారు. ఆదివారం నిర్మల్ లో జరిగిన జనజగరణ ప్రచార సభలో ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎండను సైతం లెక్కచేయకుండా భారీగా తరలివచ్చిన సభలో ప్రజల నుద్దేశించి ప్రసంగించారు. ముందుగా హెలిప్యాడ్ ద్వారా క్రషర్ గ్రౌండ్ వద్దకు చేరుకున్నారు. ఆయన హెలికాప్టర్ దిగగానే సభకు హాజరైన ప్రజలకు అభివాదాలు చేస్తూ యువకులను ఉత్తేజపరిచారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి సభ ప్రాంగణం చేరుకున్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుశ్రీహరి రావు సాదరంగా ఆహ్వానం పలికి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం రాహుల్ గాంధీ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే దేశ వ్యాప్తంగా కుల గణన చేపట్టి 50 శాతం రిజర్వేషన్లు పరిమితిని ఎత్తివేస్తామని హామీ ఇచ్చారు.ఈపరిమితి వల్ల కోట్ల మంది ప్రజలు అన్యాయానికి గురవుతున్నారని అన్నారు.మోడీ దేశంలో మాతవిద్వేషాలు రెచ్చకొడుతూ,కులాల మధ్య చిచ్చు పెడుతూ అన్నదమ్ములు లాగా కలిసి ఉన్న హిందు ముస్లిం మైనారిటీ సోదరుల మధ్య చిచ్చు రేపుతున్నారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ 70 ఏళ్ల పాలనలో ప్రేమ అనురాగలతో కలిసి ఉన్నామని అన్నారు. ముస్లిం సోదరులు కూడా బారతీతులేనని,వారి హక్కులకు భంగం కలుగానివ్వమని భరోసా ఇచ్చారు. కేంద్రంలో అధికారంలోకి రాగానే ప్రతీ పెదమహిళకు సంవత్సనికి లక్ష రూపాయలు అకౌంట్లో జమాజేస్తామని అన్నారు. నిరుద్యోగులకు ఏటా 30లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని,పాడు

మిగతా 2లో..

## దేశంలో రిజర్వేషన్ల పరిమితి ఎత్తేస్తాం:రాహుల్ గాంధీ

గద్వాల నడిగడ్డ (ప్రజా మంటలు): అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని చించివేయాలని ప్రధాని మోడీ చూస్తున్నారని కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం గద్వాలలో కాంగ్రెస్ జనజాతర పేరిట భారీ బహిరంగా సభ నిర్వహించింది.ఈ సభకు ముఖ్యఅతిథిగా హాజరైన రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. మోడీ ప్రభుత్వం మరోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగం, రిజర్వేషన్లను రద్దు చేయాలని చూస్తోందని ఆరోపించారు. ఈ ఎన్నికలు చాలా కీలకమని ఎన్డీఏ, ఇండియా కూటమికి మధ్య రాజ్యాంగాన్ని రక్షించడానికి జరుగుతోన్న పోటీ అని అన్నారు. ఓబీసీలు, దళితులు, ఆదివాసీలు హక్కులను రాజ్యాంగమే కాపాడుతోందని, కానీ ఆ రాజ్యాంగాన్ని రద్దు చేయడానికి బీజేపీ కుట్ర చేస్తోందని ధ్వజమెత్తారు.

మిగతా 2లో..



### ఐదు నెలల్లోనే ఆరులో ఐదు గ్యారెంటీలు అమలు చేశాం: రేవంత్



## ఇజ్రాయెల్- హమాస్‌ల మధ్య భీకర యుద్ధం

**- దాడుల్లో హమాస్ 'వెస్ట్‌బ్యాంక్' కమాండర్ మృతి**



గాజా (ప్రజా మంటలు): ఇజ్రాయెల్– హమాస్‌ల మధ్య కాల్పుల విరమణ చర్చల్లో పురోగతి కనిపించినట్లు వార్తలు వచ్చిన వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది.టెల్అవీవ్ బలగాలు జరిపిన కాల్పుల్లో హమాస్ వెస్ట్ బ్యాంక్ కమాండర్ హతమయ్యాడు. మొత్తం నలుగురు మృతి చెందగా.. వారిలో తమ వెస్ట్ బ్యాంక్ కమాండర్ ఆలా శ్రేతేహ్ (45) ఉన్నట్లు హమాస్ ధ్రువీకరించింది. అతడు 2002– 2016 మధ్యకాలంలో ఇజ్రాయెల్‌లో జైలు శిక్ష అనుభవించాడు. వెస్ట్ బ్యాంక్‌లోని తుల్కరేమ్ ప్రాంతంలో తమ దళాలు, ఉగ్రవాదుల మధ్య 12 గంటలపాటు ఎదురు కాల్పులు జరిగాయని.. ఈ క్రమంలోనే నలుగురు మరణించినట్లు ఐడీఎఫ్ వెల్లడించింది.ఇజ్రాయెల్‌కు, ఖతర్ యాజమాన్యంలో నడుస్తున్న 'అల్ జజీరా' ప్రసార సంస్థకు మధ్య సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్నట్లు తెలుస్తోంది. తమ పట్ల పక్షపాత ధోరణి అవలంబిస్తోందని, హమాస్‌కు సహకరిస్తోందని టెల్అవీవ్ ఆరోపిస్తోంది. ఈ క్రమంలోనే ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు కీలక ప్రకటన చేశారు. తమ దేశంలో 'అల్ జజీరా' కార్యకలాపాలను మూసేయాలన్న నిర్ణయానికి అనుకూలంగా తన క్యాబినెట్ ఓటు వేసినట్లు 'ఎక్స్' వేదికగా ప్రకటించారు. అయితే.. ఇది ఎప్పటినుంచి అమల్లోకి వస్తుంది? శాశ్వతమా? లేదా తాత్కాలికమా? అనే వివరాలు తెలియరాలేదు. గతేడాది ఇరుపక్షాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందంలో దోహా కీలక పాత్ర పోషించిన విషయం తెలిసిందే.


## ఇవి ఆశామాషీ ఎన్నికలు కావు

- దేశాన్ని అదానీ, అంబానీలకు తాకట్టుపెట్టాలని చూస్తున్నారు
- దేశంలో గొప్ప మార్పునకు ఇక్కడే నాంది పలికాం
- తుక్కుగూడ కార్నర్ మీటింగ్‌లో సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్, (ప్రజా మంటలు): దేశంలో గొప్ప మార్పునకు తుక్కుగూడలో నాంది పలికామని, సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. దేశానికి సంబంధించిన మ్యానిఫెస్టోను తుక్కుగూడ నుంచే ప్రకటించామన్నారు. ఈ ఎన్నికలు ఆశామాషీ ఎన్నికలు కావని, ఓటు వేసేటప్పుడు ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. గత 17 లోక్‌సభ ఎన్నికల్లో ఎన్నడూ లేని ప్రమాదం ఇప్పుడు వచ్చిందని ఆయన హెచ్చరించారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ 400 సీట్లు గెలిస్తే రిజర్వేషన్లు తీసేయాలని చూస్తున్నారని దుయ్యబట్టారు.బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి బొడ్లో కత్తి పెట్టుకొని తిరుగుతున్నాడని రేవంత్ రెడ్డి ఆరోపించారు. బీజేపీ గెలిస్తే ఎస్సీ ఎస్టీ బీసీ రిజర్వేషన్లు తీసేయడం పక్కా అని ధ్వజమెత్తారు. ప్రజలకు జరిగే అన్యాయాన్ని ప్రశ్నిస్తే, ఢిల్లీ నుంచి పోలీసులను పంపిస్తారా? అని ప్రశ్నించారు. తెలంగాణలో కూడా ఒక వ్యక్తి తనని జైల్లో పెట్టారని, తర్వాత ఏం జరిగిందో ఆయన్ని అడగాలంటూ తెలిపారు. బీజేపీ అంటే బ్రిటిష్ జనతా పార్టీ అని దుయ్యబట్టారు.మొన్నటి సెమీఫైనల్‌లో బీఆర్ఎస్‌ను బొంద పెట్టారని, ఇప్పుడు ఫైనల్‌లో బీజేపీని బొంద పెట్టాలని సీఎం రేవంత్?రెడ్డి సూచించారు. తుక్కుగూడలో ఏ కార్యక్రమం చేసిన విజయమే వరిస్తుందని పేర్కొన్నారు. ఇక్కడే జాతీయ మ్యానిఫెస్టో విడుదల చేశాక మోదీ షా లకు నిద్ర లేదని దుయ్యబట్టారు. లోక్‌సభ ఎన్నికల్లో గెలవడానికి దేవుడి పేరుతో బీజేపీ నేతలు ఓట్లు అడుగుతున్నారని దుయ్యబట్టారు. మనం హిందువులం కాదా అని, మనం మైసమ్మ, పోచమ్మలకు కోడి కోసినం కల్లు పోసినమన్నారు. వీళ్లు వచ్చి మనకు నేర్పాలా? అని మండిపడ్డారు.రాముడి ప్రతిష్ఠ కాకముందే, రేషన్ బియ్యానికి పసుపు కలిపి అక్షితలు అన్నారని, ఇది అబద్ధం కాదని రాముని మీద ఒట్టేసి చెబుతారా? అని రేవంత్ రెడ్డి నిలదీశారు. మీకు దేవుడు అంటే ఓట్లని, మాకు మాత్రం దేవుడని స్పష్టం చేశారు. దేవుడు గుడిలో ఉండాలి. భక్తి గుండెల్లో ఉండాలన్నారు. అలాంటివారే నిజమైన హిందువని, బీజేపీ వాళ్లు దేవుని పేరిట రాజకీయం చేసే దివానాకోరులని మండిపడ్డారు.హామీలు అమలుకాలేవంటున్న కేటీఆర్, అందంగా ముస్తాబై చీర కట్టుకొని బస్ ఎక్కాలని, నిన్ను టికెట్ అడిగితే మా ఆరు గ్యారెంటీలు అమలు కానట్టేనని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని ఉందని, అందుకే మీ దగ్గరికి వచ్చామన్నారు. పాలమూరు ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా, కందుకూరుకు మెట్రో రావాలంటే, మూసీ సుందరీకరణ కావాలంటే రంజిత్ రెడ్డిని గెలిపించాలని కోరారు. "సూరత్ నుంచి వచ్చిన మోదీ, అమిత్‌షా పార్టీల మధ్య చిచ్చుపెడుతున్నారు. రిజర్వేషన్లను రద్దు చేసి దేశాన్ని అదానీ, అంబానీలకు తాకట్టుపెట్టాలని చూస్తున్నారు. రిజర్వేషన్లపై ప్రశ్నించిన నన్ను జైలులో పెట్టాలని ఢిల్లీ పోలీసులను పంపించారు".

## ప్రజా నాడి




# తెలంగాణ ప్రజల కలలు నెరవేరాలంటే మళ్ళీ బిఆర్ఎస్ ను గెలిపించండి

- కాంగ్రెస్, బిజేపి లు ఇచ్చిన హామీలు గాలిలోనే
- గోదావరి నీళ్ళు తమిళనాడుకేనాట?
- రైతుబంధు లేదు పెన్షన్ ఇవ్వరు
- కవులు, రచయితలు, మేధావులు మళ్ళీ ఉద్యమించాలి
- జగిత్యాల సభలో కెసిఆర్ ఘర్జన

వార్తా 2లో..





మొదటి పేజీ తరువాయి

# కళ్యాణ లక్ష్మి తులం బంగారం ఎక్కడ పోయింది

2500 లు ఎక్కడ పాయే, మహాలక్ష్మి గ్యారెంటీ మహా మోసమని, రైతులకు 500 భోనస్ ఏమైందని, 4000 ల పెన్షన్ హామీ ఎక్కడ పాయే అని ప్రశ్నించారు. జనవరి నెలలో పెన్షన్ ఎగ్గొట్టాడని, విద్యార్థులకు 5 లక్షల భోరోసా కార్డు, నిరుద్యోగులకు భృతి, పేదలకు ఇళ్ళు ఇవ్వలేదని అన్నారు.

"బాండ్ పేపర్లు బౌన్స్ అయ్యాయి"

కాంగ్రెస్ వాళ్లు ఇచ్చిన బాండ్ పేపర్ల సంగతి ఏమైంది అని ప్రశ్నించారు. బాండ్ పేపర్లు బౌన్స్ అయ్యాయని అన్నారు. దేవుళ్ళ మీద ఒట్లు వేసి ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. అబద్దాలు చెప్పి ఆగం చేశారని అన్నారు. కళ్యాణలక్ష్మీ తులం బంగారం ఎక్కడ పోయింది అని అన్నారు.

"ప్రజల గుండెల్లో కేసీఆర్ పథకాలు"

కాంగ్రెస్ వచ్చాక ధరలు పెరిగాయని, కేసీఆర్ ఇచ్చిన పథకాలకు ఎగనామం పెడుతున్నారని తెలిపారు. కేసీఆర్ కిట్ బంద్, మంచినీళ్లు వస్తలేవు, కేసీఆర్ సీఎంగా ఉన్నన్ని రోజులు 11 సార్లు రైతులకు 72,000 ల కోట్లు రైతుబంధు ఇచ్చారని అన్నారు. ప్రజలు మార్పు కోరుకున్నది ఇందుకేనా. కాంగ్రెస్ వచ్చాక అన్నీ పథకాలు గోవిందా అయ్యాయి. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ కూడా గోవిందా అవుతుంది అని కామెంట్ చేశారు.

ప్రజా గొంతుక వినోద్ అన్ననే గెలిపించాలి:

ప్రజలంతా ఓట్లు వేసి ఎంపీగా వినోదన్ననే గెలిపించాలని, కాంగ్రెస్ రైతు రుణమాఫీ చెయ్యలేదు అని అన్నారు.

అభివృద్ధి సాధకుడు వినోదన్న:

వినోదన్న అభివృద్ధి సాధకుడు. హుస్నాబాద్ అభివృద్ధి చెందాలంటే వినోదన్న గెలవాలని పిలుపునిచ్చారు.

బండి సంజయ్ దేవుడితో రాజకీయాలు

బండి సంజయ్ చేసింది చెప్పలేక దేవుళ్ళ పేరుతో రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. బిజెపి మత రాజకీయాలను ప్రజలను నమ్మే స్థితిలో లేరని అన్నారు. ఐదేళ్లలో బండి సంజయ్ ఏం చేశాడని అన్నారు.

"బిజెపి ప్రజలపై ధరల భారం మోపింది"

బీజేపీ పదేళ్ళలో పెట్రోల్, డీజిల్ దరలు పెంచి ప్రజలపై భారం మోపిందని అన్నారు. జీఎస్టీ ద్వారా ప్రజల నడ్డి విరుస్తున్నారని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ ఒక్కటే.. తెలంగాణ కు కేసీఆర్ రే శ్రీరామరక్ష అని అన్నారు. కేసీఆర్ సీఎంగా ఉన్నన్ని రోజులు ప్రజలు సంతోషంగా ఉన్నారని, కాంగ్రెస్ వచ్చాక కష్టాలు మొదలయ్యాయని అన్నారు. కాంగ్రెస్ పాలనలో కరెంటు, సాగునీళ్లు బంద్ అయ్యాయని అన్నారు.

ప్రజలంతా వినోదన్నను ఆశీర్వదించి కరీంనగర్ ఎంపీగా భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జక్కుల అనిత రమేష్, జడ్పిటిసి వంగ రవి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మండల సురేందర్, గ్రామశాఖ అధ్యక్షులు శనిగరపు సదానందం, కో ఆప్షన్ మెంబర్ షార్పుదిన్, ఎంపీటీసీలు అప్పని పద్మ, బొల్లంపల్లి రమేష్ వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరైనారు.











బస్సు యాత్రలో కొండగట్టు వద్ద దాబా హొటల్లో ఆగిన కేసీఆర్.. సమోసా, చాయి అందించిన హొటల్ యజమాని, స్వీకరించిన కేసీఆర్. సెల్ఫీలు దిగిన పలువురు పార్టీ కార్యకర్తలు, యువకులు, అభిమానులు. జగిత్యాల దిశగా కొనసాగిన కెసిఆర్ బస్సు యాత్ర

# తిమ్మాపూర్ లో హస్తం జోరు ప్రచారం...

ఎల్కతుర్తి, మే 5 ప్రజా మంటలు



ఎల్కతుర్తి మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బొక్క భాస్కర్ ఆధ్వర్యంలో వెలిచాల రాజేందర్ రావు హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమానికి సింగిల్విండో డైరెక్టర్ ముప్పు మహేందర్ హాజరై ఇచ్చిన మాట తప్పకుండా ప్రతి హామీని నెరవేరుస్తున్న కాంగ్రెస్ పార్టీ, మంత్రి పొన్నం ప్రభాకర్ బలపరిచిన వెలిచాల రాజేందర్ రావు హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బొక్క భాస్కర్ మాట్లాడుతూ ప్రజాభీష్టం మేరకు ప్రజాస్వామ్యతంగా పాలన సాగించే కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో అధికారం ఇచ్చిన విధంగానే పార్లమెంట్ ఎన్నికల్లో మంచి మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకొని రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేసుకుందామని అన్నారు. ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో వెలిచాల రాజేందర్ రావు హస్తం గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెల్తురు లింగయ్య,గూడెం లింగయ్య, చిప్ప నాగరాజు,గూడెం రాజయ్య,వెల్తురు చిరంజీవి,కమల్, గూడెం వినయ్, గూడెం దినేష్,మూల మొగిలి,బండి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా సాగుతున్న బి ఆర్ ఎస్ పార్టీ ప్రచారం

ఎల్కతుర్తి మే 5 ప్రజా మంటలు





ఎల్కతుర్తి మండలం ఇందిరానగర్ గ్రామములో బి.ఆర్.ఎస్ పార్టీ గ్రామ అద్దక్షుడి ఆధ్వర్యంలో కరీంనగర్ బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ కారు గుర్తుకే ఓటు వేయాలని మా గ్రామములో ఇంటింటికి తిరిగి ఆదివారము రోజున ప్రచారం చేయడం జరిగింది, ఈకార్యక్రమంలో ఇందిరానగర్ బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ అద్దక్షుడు అంబాల రాజ్ కుమార్, గ్రామ యూత్ ఉపాద్దక్షుడు సందేలా నరేష్ మాజీ వార్డ్ సభ్యులు కడారి సందీప్ బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కడారి ఐలయ్య కడారి రాజారాం, దాసారపు,రాజామౌళి బొంకురి ప్రవీణ్ సాత్తూరి కిరణ్ బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు జై కెసిఆర్, జై వినోద్ కుమార్ జై సతీష్ కుమార్ కారు గుర్తుకే మన ఓటు అని నినాదాలు జరుపుకున్నారు.

# నాణ్యతలేని పనులు? నిద్రమత్తులో అధికారులు

## రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పట్టించుకోవాలి

వేలేర్ మే 05 (ప్రజామంటలు):



వేలేరు మండల కేంద్రం నుంచి కొత్తకొండ దేవస్థానం వెళ్తుండగా రహదారిలో ఉన్న కల్వర్టు బ్రిడ్జిలు పనులు నాణ్యత లేకుండా జరుగుతున్నాయని రైతులు ప్రయాణికులు చర్చించుకుంటున్నారు. ఎల్లమ్మ వాగులో నుంచి జెసిబి ట్రాక్టర్లు పెట్టి నాణ్యత లేని ఇసుకను తీసుకొచ్చి కుప్పలుగా పోసి జరుగుతున్న పనిలో వాడుతున్నారు జిల్లా అధికారులు దగ్గరుండి చూసి చూడనట్లు పోతున్నారు ఈ బ్రిడ్జ్ మరియు కల్వర్టు సుమారు నాలుగు కోట్ల రూపాయలతో మంజూర అయిందని సమాచారం పట్టపగలే ఇలాంటి పనులు జరుగుతున్న అధికారులు పట్టించుకోకపోవడం గమనార్థం. కొత్తకొండ దేవస్థానం హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలో ఉంది గతంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకువెళ్లగా అధికారులపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు నా జిల్లా అధికారులు పట్టించుకుంటలేరని ప్రయాణికులు రైతులు కోరుతున్నారు. అధికారుల దృష్టికి ఎన్నోసార్లు తీసుకువెళ్లిన రైతులు మరియు ప్రయాణికులు ఇప్పుడైనా జిల్లా అధికారులు పట్టించుకోని చర్యలు తీసుకోవాలని రైతులు ప్రయాణికులు అంటున్నారు మట్టి రోడ్డు వేసి ఎల్లమ్మ వాగు బ్రిడ్జి ను ప్రారంభించిన కాంట్రాక్టర్ మట్టి రోడ్డుతో ఇబ్బంది కలుగుతుందని ప్రయాణికులు మరియు రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# జీవన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు

జగిత్యాల మే 05 (ప్రజామంటలు):



జగిత్యాలలో ఎంపి అభ్యర్థి జీవన్ రెడ్డి సమక్షంలో ధరూర్ క్యాంప్ రామాలయం మాజీ చైర్మన్ , బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు బ్రహ్మండభేరి నరేష్, రామాలయం మాజీ డైరెక్టర్ యూత్ అధ్యక్షులు వొంటిపులి రాము ఆధ్వర్యంలో 25 మంది యువత కాంగ్రెస్ పార్టీ లో చేరగా, వీరిని జీవన్ రెడ్డి కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు.

# కాంగ్రెస్ గ్యారంటీలు వివరిస్తూ ప్రచారం నిర్వహించిన నేతలు

భీమదేవరపల్లి మే 05 (ప్రజామంటలు):



కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేంద్రరావు గెలుపు కోసం కాంగ్రెస్ నాయకులు ముస్తఫాపూర్ గ్రామ పరిధిలోని తండాలు కొత్తపెల్లి తండా, మక్త నాయక్ తండ వాసులతో ర్యాలీగా, వాడలల్లో తిరుగుతూ ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ప్రజా ప్రభుత్వంలోఆరు గ్యారెంటీలలో భాగంగా ఇప్పటికే ఐదు గ్యారంటీలు అమలుపరిచి, ఏఐసీసీ ప్రవేశపెట్టిన "పాంచ్ న్యాయ్" గ్యారంటీలను ఓటర్లకు వివరించారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయడమే ముఖ్య ఉద్దేశంగా ప్రచారం కొనసాగించారు. ఈ కార్యక్రమంలో ముస్తఫాపూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పావని కంటి ఆసుపత్రిలో ఉచిత కంటి శస్త్ర చికిత్సలు

జగిత్యాల మే 05 (ప్రజామంటలు):



జగిత్యాల పావని కంటి ఆసుపత్రి మరియు ఆపి, రోటరీ క్లబ్ జగిత్యాల వారి ఆధ్వర్యంలో జగిత్యాల నియోజకవర్గ మరియు పరిసర ప్రాంతాలకు చెందిన నిరుపేదలు 12 మందికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో డా. విజయ్, ఆసుపత్రి సిబ్బంది, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# జీవన్ రెడ్డి ఎంపీగా గెలవాలని పూజలు

## దుబ్బరాజన్న ఆలయంలో అర్చనలు

సారంగాపూర్ మే 05 (ప్రజామంటలు):



నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీచేస్తున్న, ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి భారీ మెజారిటీతో విజయం సాధించాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు మహంకాళి రాజన్న ఆధ్వర్యంలో సారంగపూర్ మండలం పెంబట్ల లో ప్రసిద్ది గాంచిన దుబ్బరాజేశ్వరస్వామి దేవాలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. నిజామాబాద్ ఎంపీగా గెలుపొందెందుకు దుబ్బరాజేశ్వర స్వామి ఆశీస్సులుండాలని వేడుకున్నారు. అనంతరం బీర్పూర్ మండలం రేకులపల్లిలో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మహంకాళి రాజన్న మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాలకిచ్చిన ఆరు గ్యారంటీలను తూ.చా. తప్పకుండా అమలు చేస్తుందన్నారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తు0దని అందుకు ఎంపీ ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటువేసి జీవన్ రెడ్డి ని గెలిపించాలని ఓటర్లకు రాజన్న విజ్ఞప్తి చేశారు. కార్యక్రమాల్లో నాయకులు కొనపెల్లి శేఖర్,బొడ్డుపెల్లి రాజన్న, భూమారావు, జాది నగేష్, గోపాల్, వంగపెల్లి మోహన్ రావు, గంగాధర్, అరెల్లి అంజి,తోడేటి జనార్దన్, బాధినేనీ లక్ష్మీనారాయణ, తోట మల్లయ్య,, కొలపాక రవి, వాసం శ్రీనివాస్, పురాణం రత్నం, సామల్ల గంగాధర్, సిగిరి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణ వీధి హరిహరాలయంలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి ప్రత్యేక పూజలు

జగిత్యాల మే 05 (ప్రజామంటలు):



జగిత్యాల పట్టణంలోని బ్రాహ్మణ వీధి హరిహరాలయం లో ఆదివారం నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, వార్డు కౌన్సిలర్ అనుమల్ల జయశ్రీ రఘు తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నంబి వేణుగోపాల ఆచార్య, రుద్రంగి గోపాల కృష్ణ శర్మ తదితరులు స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి వేద ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ.... బ్రాహ్మణోత్తముల ఆశీర్వచనము తనకు ఎల్లప్పుడూ అవసరమని వారికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని బ్రాహ్మణ సంఘ భవనం నకు దసరా వరకు తాను నిధుల కోసమై కృషి చేయగలనని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘ బాధ్యులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**నిజామాబాద్ ఎం.పి. అభ్యర్థి జీవన్ రెడ్డి కి మద్దతుగా కనిపించిన ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలుకరిస్తూ చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీ గెలిపించాలని కోరుతున్న జగిత్యాల మున్సిపల్ చేర్ పర్సన్ అడువాల జ్యోతి, లక్ష్మణ్ పలువురు కాంగ్రెస్ నాయకులు, యువకులు**



**జగిత్యాల పట్టణం వాణీ నగర్ 24 వ వార్డు లో ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ నిజామాబాద్ ఎం. పి. అభ్యర్థి జీవన్ రెడ్డి ని గెలిపించాలని చేతి గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న మాజీ మున్సిపల్ చేర్ పర్సన్ టి. విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి, మరియు కాంగ్రెస్ నాయకులు, వార్డు ప్రముఖులు**



# బీసీల సామాజిక, ఆర్థిక సమానత్వం కాంగ్రెస్ తోనే సాధ్యం

## కుల గణన బిల్లు పట్ల బీసీలలో హర్షాతిరేకాలు

## రాజ్యాంగాన్ని మార్చే బీజేపీని గద్దె దించుదాం - గీకురు రవీందర్

చిగురుమామిడి మే 05 (ప్రజామంటలు):

బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బీసీ కులాల అవగాహన సదస్సులు ఏర్పాటు చేశారు. ఈ సదస్సుకు బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్ కుమార్ అధ్యక్షత వహించారు. ముందుగా బస్టాండ్ ఆవరణలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, వివిధ కుల సంఘాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన బీసీ అవగాహన సదస్సుకు జెడ్పి ఫ్లోర్ లీడర్ మరియు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గీకురు రవీందర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో కులగణన బిల్లు పొందుపరచడం పట్ల యావత్తు బహుజన సమాజం హర్షం వెలిబుచ్చుతుందన్నారు. స్వాతంత్రానికి పూర్వం 1931లో జనగణన చేపట్టారని 93 సంవత్సరాల తర్వాత మళ్లీ కాంగ్రెస్ పార్టీ జనగణన చేపడతాననడం సాహసోపేతమైన చర్య అని అన్నారు. ప్రతి వ్యక్తి ప్రతి వర్గం యొక్క సామాజిక మరియు ఆర్థిక సమానత్వం కుల గణనతో, కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. రాజ్యాంగ సవరణ ద్వారా దామాషా పద్ధతిలో ఎస్సీ, ఎస్టీ ఓబీసీల రిజర్వేషన్లు 50% పరిమితిని తొలగించి పూర్తి హక్కుల కల్పనను అమలు చేస్తామనడం బీసీల సంక్షేమం పట్ల కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. పదేళ్ల బిజెపి పాలనలో బడుగు బలహీన వర్గాల అభివృద్దిని మరిచిపోయి, దేశ సంపదను అదాని అంబానీలకు దోచి పెట్టిందన్నారు. ఇచ్చిన హామీలు గ్రామీణ ఆవాస యోజన కింద పక్కా ఇళ్ల నిర్మాణం, నల్ల ధనాన్ని వెలికి తీసి జన్ ధన్ తో సామాన్యుని లక్షాధికారిని చేస్తామనడం, ఏటా 2 లక్షల ఉద్యోగాలిస్తామని బుటకపు హామీలిచ్చిందన్నారు. అయోధ్య రాముని అక్షంతల పేరు జెప్పి ఈ ఎన్నికల్లోమళ్ళీ అధికారంలోకి రావాలని చూస్తుందన్నారు. మళ్ళీ బిజెపి అధికారంలోకి వస్తే సామాన్యుని బ్రతుకు అంధకారమే నన్నారు. భారత రాజ్యాంగాన్ని మార్చేసి, రిజర్వేషన్లలను ఎత్తివేసేందుకు బీజేపీ కుట్ర చేస్తోందన్నారు. దళిత, గిరిజన, మైనారిటీ, బడుగు వర్గాల భవిష్యత్తుకు ముప్పు వాటిల్లే ప్రమాదముందన్నారు. కులాల మధ్య, ప్రాంతాల మధ్య మత విద్వేషాలు రెచ్చగొడుతూ యువత భవిష్యత్తుతో ఆటలాడుతుందన్నారు. కేసీఆర్ నియంత పాలనకు చరమ గీతం పాడి, ప్రజా పాలనకు తెర తీసారని, బిఆర్ఎస్ పార్టీ గురించి ప్రజలు పట్టించుకుంట లేరన్నారు. ప్రతీ బహుజన బిడ్డ తమ ఉజ్వల భవిష్యత్తు కోసం కాంగ్రెస్ పార్టీకి మద్దతివ్వాలని, చేతు గుర్తుపై ఓటేసి వెలిచాల రాజేందర్ రావును భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రచారకార్యదర్శి దాసరి ప్రవీణ్ కుమార్ నేత, మహిళా అధ్యక్షురాలు ముంజ శిరీష, సామాజిక ఉద్యమకారుడు కొయ్యడ కొమురయ్య, నాయకులు బుర్ర శ్రీనివాస్, చెల్పూరి విష్ణుమాచారి, పూదరి వేణుగోపాల్ గౌడ్, గట్టు ప్రశాంత్, తోట సతీష్, పిల్లి తిరుపతి, బోయిని వంశీకృష్ణ, పెసరి శ్రీనివాస్, కత్తుల దేవేందర్, పోతర్ల శివాంజనేయులు, వంగ కనుకయ్య, కొలిపాక శివ తదితరులు పాల్గొన్నారు.





తెలంగాణ ప్రజల కళలు నెరవేరాలంటే

# మళ్ళీ బిఆర్ఎస్ ను గెలిపించండి

**కాంగ్రెస్, బిజేపి లు ఇచ్చిన హామీలు గాలిలోనే - గోదావరి నీళ్ళు తమిళనాడుకేనాట?**

**రైతుబందు లేదు పెన్షన్ ఇవ్వరు - కవులు, రచయితలు, మేధావులు మళ్ళీ ఉద్యమించాలి**

**జగిత్యాల సభలో కెసిఆర్ ఘర్జన**



**జగిత్యాల మే 05 (ప్రజా మంటలు) :**
పదునాలుగేళ్ల పోరాటంతో తెచ్చుకొన్న తెలంగాణ ప్రజల ఆశయాలను కాపాడుకోవడానికి మళ్ళీ మెరణదారు ఉద్యమం చేయాలని, తెచ్చుకొన్న తెలంగాణ ను కాంగ్రెస్, బిజేపి పార్టీల మోసపు హామేలనుంది, గ్యారంటీల నుండ కాపాడుకోవాలని భారతీయ రాష్ట్ర సమితి అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు జాగుతీయాల ప్రజలను కోరారు. ఎన్నికల ప్రహకారంలో భాగంగా జగిత్యాల పాత బస్టాండ్ లో ఏర్పాటు చేసిన రోడ్ షోలో భాగంగా కెసిఆర్ మాట్లాడుతూ, రాష్టంలో గత ఎన్నికల్లో నలుగురు బిజేపి ఎంపీలు గెలిచినా, ఒకరు మంత్రిగా ఉన్నా, తెలంగాణ రాష్ట్రానికి ఒక్క రూపాయి లాభం కూడా జరగలేదని అన్నారు.

గోదావరి నదిలోని నీళ్ళను పూర్తిగా తెలంగాణ రాష్ట్ర పజలకు అండకుండానే, తమిళనాడు కు తీసుకెళ్లాలని బిజేపి ప్రయత్నిస్తుందని, వరాదక అలువలో కాళేశ్వరం ద్వారా నీళ్ళు నింపి, ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తే, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం తాగడానికి మిషన్ భగీరత నీళు ళ్ళ కూడా ఇవ్వలేక పోతుందని కెసిఆర్ అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవనే దశలో బిజేపి గత పదేళ్ళలో తెలంగాణకు అన్యాయం చేసిందని, కాంగ్రెస్ మోసపూరిత హామీలు ఇస్తూ ప్రజలను మోసం చేస్తుందని బీఅన్నారు. నిర్మల్ సభలో రాజీవ్ గాంధీ మాట్లాడుతూ, పెన్షన్లను 2,500 లు ఇస్తున్నట్లు ప్రకటినచ్చారు మీకు అందుతున్నాయా నై ప్రజలను ప్రశ్నించారు. వారంతా రరాలేదని జవాబిచ్చారు.

జగిత్యాల, కోరుట్ల ప్రాంతంలో బీడీ కారమీకూ ఎక్కువ. వారికి నేను కేంద్రమంత్రిగా ఉన్నపుడు, ఆ తరువాత తెలంగాణ ముఖ్యమంత్రిగా పెన్షన్, ఇంటి సౌకర్యం కల్పించిన. కానీ బిజేపి, కాంగ్రెస్ ప్రభుత్వాలు బీడీ ఉత్పత్తిదారులతో కలిసి, కంపనిలను మూసేసే ప్రయత్నం చేస్తున్నాయి. బీడీ తెకఎడారులంతా ఈ విషయాన్ని గ్రహించి, మాతో ఉంటే వారికి మరింత న్యాయం జరిగేట్లు చేస్తామని కెసిఆర్ అన్నారు.

అన్నీ వర్గాల వారికి గురుకులాలు పెట్టి నాణ్యమైన విద్యను అందించామని, పెద పిల్లలు విదేశాలకు వెళ్ళడానికి స్కాలర్షిప్ లు ఇచ్చామని, మతవైషమ్యాలు లేకుండా శాంతియుతమైన తెలంగాణ రాష్ట్రంలో భాతరతీయ రాష్ట్ర సమితి మాత్రమే అభివృద్ధికి కట్టుబడి ఉండనాయి, పారలమనేత లో జమోడికి ఎదురొదడిపోరాడాల్సి వస్తే మనమే పోరాదుతామని, బిజేపి, కాంగ్రెస్ ఆ పని చేయలేవని, బి ఆర్ ఎస్ అభ్యర్థుల విజయం తెలంగాణకి అవసరమని, అందుకే కరీంనగర్ నుండి బి. వినోద్ కుమార్ , పెద్దపల్లి నుండి కొప్పుల ఈశ్వర్, నిజామాబాద్ నుండి బాజిరెడ్డి గోవర్ధన్ ను గెలిపించాలనై కోరారు.

**జగిత్యాలలో కవులు రచయితలు, మేధావులు ఉన్నారు- కెసిఆర్**

జగిత్యాలలో ఎందరో కవులు, రచయితలు, మేధావులు ఉన్నారు. మీరంతా ఉద్యమించి తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగం అయ్యారు. జికకద గొప్ప చరిత్రకారుడు జైశెట్టి రమణయ్య ఉన్నారని గుర్తు చేస్తూ, మళ్ళీ గత వైభవాన్ని తేవడానికి నాతో పాటు మళ్ళీ ఉద్యమించాలని, తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడుకోవాలని, తెలంగాణకు రావలసిన నిధులు, నీలను కోట్లాది కేంద్రం నుండి తెచ్చుకోవడానికి మళ్ళీ తనతో పాటు ఉద్యమించాలని కె సి ఆర్ విజ్ఞప్తిప చేశారు.

ఈ రోజు కాంగ్రెస్, బిజేపి ప్రజలను మోసగించింది. మీ అందరికి కూడా తెలుసు నరేంద్ర మోడీమీ ఖాతాలలో డబ్బులు వేస్తానన్నాడు. రైతులందరికీ రైతుబంధు పై కాంగ్రెస్ హామీ ఇచ్చిన మేరకు ఇప్పటికీ ఎప్పుడో రైతుబంధు పడబ్బులు పడాలి. కానీ ఇప్పటీ రాలేదు. కాంగ్రెస్, బిజేపి మోడీ లదంతా గ్యాస్ పురాణమే తప్ప ఈ దేశంలో ఎవరు కూడా ఏమి కూడా చేయలేదు, చేయరు కూడా అందుకే నేను మీకు మనవి చేస్తా ఉన్నా దయచేసి మీరందరూ కూడా బ్రహ్మాండంగా ఆలోచన చేయాలి. ఈ రాష్ట్రం మీది. భవిష్యత్తు మీది. మీరు, యువకులు ఆలోచించి ఓటు వేయాలి తప్ప ఆగమాగం చెప్తా ఉన్నా ఈ బిల్డింగ్ మీద నాకు అంత యువ సోదరులు ఏర్పడుతున్నారు ఎవరు గెలిస్తే మంచిదని ఆలోచన చేయాలి.

మన గోదావరి నీళ్లు మనకు దక్కాలి అన్న, మన నిధులు మనకు రావాలన్న, మనకు న్యాయం జరగాలన్న, కచ్చితంగా టిఆర్ఎస్ ఎంపీలే ఉండాలి. మీ అందరికి కూడా నేను దండం పెట్టి చెప్తా ఉన్నా మీ తెలంగాణ నేను తెచ్చి తెలంగాణ ఎంత బాగా చేస్తున్నావ్ అందరితో నేను కోరుతున్నా, కాంగ్రెస్ మెడలు వంచి, ఈ ప్రభుత్వం మెడలు వంచి ఆరు గ్యారెంటీలు అమలు చేయించాలంటే టిఆర్ఎస్ పార్టీ గెలవాలి. టిఆర్ఎస్ విజయంలోనే తెలంగాణ విజయం ఉన్నది. కాబట్టి దయచేసి మేధావులు విద్యార్థులు యువకులు అందరు కూడా ఆలోచించి బ్రహ్మాండంగా టిఆర్ఎస్ పార్టీని గెలిపించండని కెసిఆర్ కోరారు.

# పరిశ్రమలలో ఆరోగ్య భద్రతా సౌకర్యం తప్పనిసరి

2003 నుండి అంతర్జాతీయ కార్మిక సంస్థ ప్రతి సంవత్సరం ఏప్రిల్ 28న ప్రపంచ సేఫ్టీ అండ్ హెల్త్ యట్ వర్క్ ( పని వద్ద భద్రత మరియు ఆరోగ్యం ) దినోత్సవాన్ని పాటిస్తుంది. ఈ రోజు వృత్తిపరమైన భద్రత మరియు ఆరోగ్యాన్ని ఎలా మెరుగుపరచాలో సూచిస్తుంది. వృత్తిపరమైన ప్రమాదాలు, వ్యాధులు కార్మికుల ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయి. ఆర్థిక వ్యవస్థలపై వినాశకరమైన ప్రభావాలకు దారితీస్తాయి. అనేక మెరుగుదలలు ఉన్నప్పటికీ పని సంబంధిత ప్రమాదాలు వ్యాధుల నివారణ ప్రపంచ స్థాయిలో గణనీయమైన ప్రాముఖ్యతను కలిగి ఉన్నాయి.

ఆరోగ్యం – భద్రత ఎందుకు..? అంతర్జాతీయ కార్మిక సంస్థ ఏమి చెబుతుంది:

పనిచేసే చోట పనిచేసే వారందరికీ ఆరోగ్యం, భద్రత కల్పిస్తే వారికి తమ పని పరిస్థితుల్లో భద్రంగా ఉండేలా సహాయ పడుతుంది. ఉద్యోగుల్లో గైర్హాజరు తగ్గుతుంది. ఉత్పాదకత పెరుగుతుంది.

పరిశ్రమలలో, నిర్మాణరంగంలో, రవాణా రంగంలో, బహిరంగ ప్రదేశాలలో, రైతులతో సహా వ్యవసాయంలో చాలా మంది పనిచేస్తున్నారు. అత్యవసర కార్మికులు, క్లీన్ అప్ కార్మికులు, మత్స్యకారులు, చిత్రకారులు తమ తమ ప్రదేశాలలో పని చేస్తున్నారు. పరిశ్రమలలో పనిచేసే వారిపై అధికవేడి, అతినీలలోహిత వికిరణం, విపరీత వాతావరణ సంఘటనలు, కార్యాలయంలో వాయు కాలుష్యం, సంక్రమణ వ్యాధులు, వ్యవసాయ రసాయనాల ప్రభావం ఉంటుంది. అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఓ) యొక్క కొత్త నివేదిక ప్రకారం వాతావరణ మార్పు ఇప్పటికే ప్రపంచంలోని అన్ని ప్రాంతాల్లోని కార్మికుల భద్రత ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావాన్ని చూపుతుందని తెలిపింది. ఐఎల్ఓ అంచనా ప్రకారం 3.4 బిలియన్ల ప్రపంచ శ్రామికశక్తిలో 2.41 బిలియన్ల కంటే ఎక్కువ మంది కార్మికులు వారు పనిచేస్తున్న ప్రదేశాలలో ఏదో ఒక సమయంలో అధిక వేడికి గురవుతున్నారు. గ్లోబల్ వర్క్‌ఫోర్స్‌లో వాటాగా లెక్కించినప్పుడు 2000 నుండి ఈ నిష్పత్తి 65.5 శాతం నుండి 70.9 శాతానికి పెరిగింది. యేటా 22.85 మిలియన్ల వృత్తిపరమైన గాయాలుకు, 18,970 పని సంబంధిత మరణాలుకు, 2.09 మిలియన్ల మందికి ఆయుర్దాయం తగ్గడానికి, 26.2 మిలియన్ల మంది ప్రజలు దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధి బారిన పడడానికి ఈ అధిక వేడి కారణమవుతుంది. 1.6 బిలియన్ కార్మికులు అతి నీలలోహిత కిరణాల రేడియేషన్‌కు గురవుతున్నారు. నాన్ మెలనోమా చర్మ క్యాన్సర్‌తో ఏటా 18,960 కంటే ఎక్కువ మంది మరణిస్తున్నారు. వాయు కాలుష్యానికి గురగుచున్న 1.6 బిలియన్ల మందిలో యేటా 8,60,000 మంది చనిపోతున్నారు. పరాన్నజీవులు, సూక్ష్మజీవులు ద్వారా సంక్రమించే వ్యాధులకు గురికావడం వల్ల ప్రతి సంవత్సరం 15,170 మంది మరణిస్తున్నారు. 870 మిలియన్లకు పైగా కార్మికులమీద వ్యవసాయ పురుగుమందుల రసాయనాల ప్రభావం ఉంది.



ఏటా 3,00,000 కంటే ఎక్కువ మరణాలు పురుగుమందుల విషంతో సంబంధం ఉన్నాయి. పనిచేసే వారి మానసిక ఆరోగ్యం సమాజంపై పని ప్రపంచంపై భారీ ప్రభావాన్ని చూపుతుంది. నిరాశ ఆందోళన కారణంగా ప్రతి సంవత్సరం 12 బిలియన్ పని దినాలు వృధా అవుతున్నాయి. పేలవమైన మానసిక ఆరోగ్యం శారీరక ఆరోగ్యాన్ని మరింత ప్రభావితం చేస్తుంది. పనిలో ప్రమాదాల ప్రమాదాన్ని పెంచుతుంది. భౌతిక ప్రమాదాలు అక్కడ పనిచేసే వారికి శారీరక లేదా గాయాన్ని కల్గించవచ్చు. అధిక శబ్దం, వైబ్రేషన్లు, రేడియేషన్లు, విద్యుత్ పరికరాలు, బాయిలర్లు ప్రమాదాలు కలిగిస్తాయి. పెద్ద శబ్దం కార్మికుల వినికిడిని దెబ్బతీస్తుంది. అధిక శబ్దం స్థాయిలు కమ్యూనికేషన్‌కు ఆటంకం కలిగిస్తాయి. హెచ్చరికలను వినడం కష్టతరం చేస్తాయి. కార్మికుల అలసటను పెంచుతాయి. ఒత్తిడి, చిరాకు,నిద్ర రుగ్మతలకు కారణమవుతాయి. పనితీరును తగ్గిస్తాయి. వాహనాలు లేదా వైబ్రేటింగ్ ఇండస్ట్రియల్ మెషినరీ దగ్గర పనిచేసేటప్పుడు వైబ్రేటింగ్ ఉన్న ఉపరితలంపై పనిచేసే టప్పుడు చేతుల ద్వారా శరీరంలోకి ప్రవేశిస్తుంది. వైబ్రేటింగ్ వలన తాత్కాలిక వైకల్యం ఏర్పడవచ్చు. దీర్ఘకాలం లేదా పదేపదే గురైతే శాశ్వత నష్టానికి దారితీస్తుంది. అయోనైజింగ్ రేడియేషన్ లేదా నాన్-అయోనైజింగ్ రేడియేషన్‌కు గురైతే కణజాల నష్టం క్యాన్సర్‌కు దారితీయవచ్చు. విద్యుత్తు ప్రమాదాలు పరిశ్రమలలో పనిచేసే వారిని చంపవచ్చు లేదా తీవ్రంగా గాయపరచవచ్చు. మరోవైపు తీవ్రమైన శీతల వాతావరణం కూడా కార్మికులకు అనేక రకాల ఆరోగ్య రుగ్మతలను పెంచుతాయి.

**తగు జాగ్రత్తలు తీసుకోవాలి:**

కర్మాగారాలు, ప్రైవేట్ సంస్థలు తమ రోజువారీ పనిని చేస్తున్నప్పుడు ఏదైనా ప్రమాదం జరగకుండా నిర్దిష్ట నివారణ చర్యలు తీసుకోవాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందించిన చట్టాలు ప్రమాణాలకు అనుగుణంగా భద్రతా చర్యలు తీసుకోవాలి. పనిచేసే వారి ఆరోగ్యం, భద్రత యజమాని యొక్క బాధ్యత.

ప్రతి కర్మాగారాన్ని పరిశుభ్రంగా ఉంచాలి. ఉత్పాదక ప్రక్రియ కారణంగా వ్యర్థాలు, వ్యర్థ పదార్థాలను శుద్ధి చేయడానికి, వాటిని హానికరం కానివిగా మార్చడానికి, వాటిని పారవేయడానికి సమర్థవంతమైన ఏర్పాట్లు చేయాలి. గాలి, వెలుతురుకు ఇబ్బంది లేకుండా చూడాలి. కార్మికులు అధిక ఉష్ణోగ్రతకు గురికాకుండా చూడాలి. దుమ్ము,పొగ బయటకు పోయే మార్గం ఉండాలి. గాలిలో అనుకూలమైన తేమ ఉండాలి. ఏ కర్మాగారంలోని ఏ గదిలోనూ అక్కడ పనిచేసే కార్మికుల ఆరోగ్యానికి హాని కలిగించేంత రద్దీ ఉండకూడదు. తాగునీరు సౌకర్యం కల్పించాలి. తగినన్ని మరుగుదొడ్లు, మూత్రశాలలు పురుషులతో పాటుగా స్త్రీలకు ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలి. కదిలే యంత్రాల దగ్గర తగు జాగ్రత్తలు తీసుకోవాలి. ఎత్తు ప్రదేశాలలో పనిచేసేటప్పుడు తగు ఏర్పాట్లు చేయాలి. కళ్లకు రక్షణ కలిగించాలి. ప్రమాదకరమైన పొగలు, వాయువులు రాకుండా చూడాలి. పొరపాటున వస్తే ప్రమాదం జరగకుండా రక్షణ వ్యవస్థ ఉండాలి. అగ్నిప్రమాదం సంభవించినప్పుడు ప్రజలందరికీ సురక్షితంగా తప్పించుకునే మార్గాలు, మంటలను ఆర్పడానికి అవసరమైన పరికరాలు సౌకర్యాలు ఉండాలి. వాషింగ్ సౌకర్యాలు, దుస్తులను నిల్వ చేయడానికి ఎండబెట్టడానికి సౌకర్యాలు,కూర్చునే సౌకర్యాలు,ప్రథమ చికిత్స ఉపకరణాలు,క్యాంటీన్లు, షెల్టర్లు, విశ్రాంతి గదులు, భోజన గదులు సౌకర్యం కల్పించాలి. అవసరమైన చోట సంక్షేమ అధికారులును, వైద్యాధికారులును నియమించాలి. కార్మికులకు తగు శిక్షణ ఇవ్వాలి. చిన్న పిల్లలను పనిలో పెట్టుకోగూడదు.

–జనక మోహన రావు దుంగ
8247045230



## "కారు" దిగి "చెయ్యి" అందుకుంటున్న నాయకులు

**కొనసాగుతున్న చేరికల ప్రభంజనం**

జమ్మికుంట మే 05 (ప్రజామంటలు):
హుజురాబాద్ నియోజకవర్గంలో భారీ ఎత్తున టిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు కారు దిగి చెయ్యిని అందుకుంటున్నారు. ఆదివారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలో గల కొత్తపల్లి అంబేద్కర్ కాలనీ నుండి సుమారు 200 మంది కార్యకర్తలు నాయకులు స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండటం రాబోయే రోజుల్లో రాహుల్ గాంధీ ప్రధాని కావడం తథ్యం అని నమ్మిన ప్రజలు రాష్ట్రం అభివృద్ధి చెందాలని దానితోపాటు హుజరాబాద్ నియోజకవర్గం కూడా అభివృద్ధి చెందాలంటే తప్పకుండా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని అని నిర్ణయించుకున్న కార్యకర్తలు ప్రజలు నాయకులు భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీలోకి వస్తున్నారు. మరోపక్క మరో పక్క రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ కార్యకర్తల సంక్షేమమే లక్ష్యంగా తనదైన శైలిలో నియోజకవర్గంలో అన్ని తానై కార్యకర్తలను నాయకులను సమన్వయ పరుస్తూ పార్టీ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్న ప్రణవ్ బాబు నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ మరింత పుంజుకోవడం కనిపిస్తుంది. ఈ క్రమంలోనే జమ్మికుంట మున్సిపల్ కౌన్సిలర్ కుతాడి రాజయ్య ఆధ్వర్యంలో సుమారు 50 మంది నాయకులు కార్యకర్తలు ఆదివారం ప్రణవ్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీకి అన్ని సామాజిక వర్గాల నుండి మద్దతు సంపూర్ణంగా లభిస్తుందని స్వచ్ఛందంగా బీసీలు, ఎస్సీలు ఎస్టీలు అందరు కూడా కాంగ్రెస్ పార్టీలోకి రావడానికి సుముఖంగా ఉన్నారని కౌన్సిలర్ కుతాడి రాజయ్య నాయకులు బొడికల సమ్మయ్య అన్నారు. ఆదివారం హుజురాబాద్ ఎల్ఐసి బ్రాంచ్ అసిస్టెంట్ మేనేజర్ బోడికల సమ్మయ్య తన అనుచరులతో కలిసి ప్రణవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ముఖ్యంగా మంచికి మారుపేరైన ప్రణవ బాబు సమక్షంలో పనిచేయడం సంతోషంగా ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట కౌన్సిలర్లు పొన్నగంటి మల్లయ్య రావికంటి రాజకుమార్ తదితరులు ఉన్నారు. పార్టీలో చేరిన వారు: బోడికల సమ్మయ్య, పల్లపు పోశెట్టి, బొడికల మల్లయ్య, బోడికల రాజయ్య, బోడికల నరేందర్, ప్రణయ్ వినయ్, యుగంధర్, విజయ్, సుమన్, శ్రీనివాస్ రాజు, రాజేష్, సాయి, చిలుక చక్రి, మల్లమ్మ, ప్రసాదు శ్రీ కళ రాజబాబు తదితరులు ఉన్నారు.



వేలేర్ మండల కేంద్రంలోని బీసీ కాలనీలో గాలి వానకు చెట్టు నేలకు వంగగా కరెంట్ పోలు విరిగింది. సమాచారం ఇయ్యగా తక్షణమే స్పందించి మరమ్మత్తు చేసిన వేలేర్ విద్యుత్ అధికారులు, లైన్మెన్ మహేందర్.

## బుగ్గారం మండలంలో పర్యటించిన ప్రభుత్వ విప్

**విప్ సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన పలు పార్టీల నాయకులు**

జగిత్యాల జిల్లా ప్రతినిధి మే 05 (ప్రజామంటలు):



పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం బుగ్గారం మండలం యశ్వంత రావు పేట గ్రామంలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్లో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరీ లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పలు పార్టీ నాయకులు కార్యకర్తలు లక్ష్మణ్ కుమార్ సమక్షంలో పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ%ౌ%. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారేంటిలలో 4 గ్యారెంటిలను అమలు చేయడం జరిగిందని మిగిలిన వాటిని కూడా త్వరలోనే అమలు చేయడం జరుగుతుందని, ప్రజా కుటుంబం నుండి వచ్చిన వివేక్ కుమారుడు వంశి కి పెద్దపెల్లి ఎంపిగా ఒక అవకాశాన్ని ఇవ్వాలని, ఎన్నికల కోడ్ అనంతరం బుగ్గారం మండలంలో ఉన్న ప్రతి సమస్యను పరిష్కరిస్తామని, ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి పెద్దపెల్లి ఎంపి అభ్యర్థిగా వంశి ని గెలిపించాలని ఈ సంధర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వెలిచాల గెలుపుకోసం ప్రత్యేక పూజలు

**మండల కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు ఎగ్గెటి సదానందం**

జమ్మికుంట మే 05 (ప్రజామంటలు):



పార్లమెంట్ ఎంన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం జమ్మికుంట మండలం మడిపెల్లి గ్రామంలో మండల కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షుడు ఎగ్గెటి సదానందం ఆధ్వర్యంలో కరీంనగర్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి వేలి చాలా రాజేందర్ రావు గెలుపు కోసం మడిపల్లి గ్రామంలోని పురాతన శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి డోర్ టు డోర్ ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేస్తామని అలాగే ఆ శివయ్య ఆశీస్సులు ఉండాలని ప్రత్యేక పూజలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మేక మల్ల అశోక్, కాయిత లింగారెడ్డి, చెన్నవేనా రమేష్, మేక మల్ల వెంకటేష్, ఇంద్రపాల రాజమౌళి, కస్తూరి రాములు, అంబాల భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# ముత్తారంను ముంచెత్తిన వడగండ్లు

**కర్షకులకు కడగండ్లు మిగిల్చిన వడగండ్లు**

**ఇండ్లు నేలమట్టం**

**నేలరాలిన మామిడి తోట వర్షార్పనం**

**ఈదురు గాలులకు కొట్టుకుపోయిన షెడ్లు**

భీమదేవరపల్లి మే 05 (ప్రజామంటలు):
మండలంలోని ముత్తారం గ్రామంలో ఆదివారం మధ్యాహ్నం ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. ఈ అకాల వర్షం అన్నదాతలను మరోసారి అతలాకుతలం చేశాయి. కర్షకులకు కడగండ్లనే మిగిల్చింది చేతికి వచ్చిన మామిడి తోట ఈదురు గాలులతో వర్షార్పనమైనది. ముత్తారం గ్రామానికి వడ్డేపల్లి నరసయ్య కు చెందిన మూడు ఎకరాల మామిడి తోట మొత్తం నేలమట్టమైనది. వడగండ్ల వానతో పంట సర్వం నష్టపోయి అన్నదాతలు దిక్కుదోచని పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. అనేకచోట్ల చెట్లు విరిగిపడ్డాయి. విద్యుత్ తీగలు నేల మట్టమయ్యాయి. కల్లాలలో ఉన్న ధాన్యం తడిసి ముద్దయి ఎందుకు కాకుండా పోయింది. హవల్దార్ పల్లికి చెందిన కత్తుల కుమారస్వామి ఇల్లు ఈదురు గాలులతో పూర్తిగా నేలమట్టమైనది. ఏనుగు ముత్యంరెడ్డికి చెందిన పశువుల కొట్టం పూర్తిగా ఈదురు గాలులకు కొట్టుకుపోయినది. ఇంకా చాలామంది రైతులు మామిడి తోటలు పూర్తిగా రాలి పోయినట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయాన్ని అందించాలని వారు కోరుతున్నారు.



## క్లీన్ స్వీప్ అవుతున్న హుజురాబాద్ బిఆర్ఎస్

**వొడితల ప్రణవ్ మార్క్ చూపిస్తున్న నాయకుడు**

జమ్మికుంట మే 05 (ప్రజామంటలు):
హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి వొడితల ప్రణవ్ సమక్షంలో బి.ఆర్.ఎస్. పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ లో జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 22 వార్డు అంబేద్కర్ కాలనీ నుండి బి.ఆర్.ఎస్. పార్టీ నుండి వార్డు కౌన్సిలర్ పొంగంటి మల్లయ్య,సుంకరి రమేష్ , ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో గుల్లి ప్రతాప్, కనకం తిరుపతి, వడ్డూరి శ్రీనివాస్, ఇల్లందుల శ్రీనివాస్, ఇల్లందుల భద్రయ్య, వడ్లూరు సంపత్, దేవేందర్, ఇల్లందుల కిషోర్, ఉదయ్, మహేష్, రాజు, జగన్, సతీష్, వెంకటేష్, వడ్లూర్ కిషోర్ తో పాటు దాదాపు 100 మంది బి.ఆర్.ఎస్. పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు.





# బ్రహ్మాస్త్రం

ఓ ఓటరా!
నీవే వ్యూహకర్తవి.
వెయిగొడ్లను తిన్న రాబందు,
ఒక్క గాలివానకే కూలిపోయినట్లు
దగామాటలశృతిని ప్రతిధ్వనిస్తున్న
పాపచింతనలేని రాజకీయవేటగాళ్లను,
వెర్రితలలు వేసిన ఉన్మాద రాజకీయాన్ని
పరుగులు పెట్టించే వ్యూహం రచించు.

కుళ్లు రాజకీయాలకు తావీయని,
రా రమ్మంటూ
తాయిలాల ఎరవేయని,
తాను చేసే తప్పిదాలతో
నీకు సమస్యలు తెచ్చిపెట్టేవారిని కాక
నీకు రక్షణవలయమై నిలిచే
నేతనే ఎన్నుకో.
అధికారం అప్పచెప్పేటప్పుడు
పరికించు నాయకుల తీరును.

మనసును గుచ్చిన
చేదు అనుభవాలను గుర్తెరిగి,
చీకటి కమ్మిన రాజ్యంలో
ప్రభాత వెలుగులు తేవడానికి
విజ్ఞతతో తీర్పునివ్వు.
నీ తీర్పు
మరపురాని,మరువలేని
నిఖార్సైన నాయకుడ్ని ఎన్నుకొనేదై
ఉండాలి.

ఓ మేధావి వర్గమా!
సిరా చుక్క మౌనం వహిస్తే
సారా చుక్క రాజ్యమేలుతుందనీ,
మేధావులు మౌనం వహిస్తే
మూరు?లు రాజ్యమేలుతారనీ
మీకు తెలుసుగా!
అందుకే...ఓటు హక్కు వినియోగం
మరువరగా!

ఓటు ప్రజా అస్త్రం,
దాని ముందు
పనికిరాదు బ్రహ్మాస్త్రం.

వేమూరి శ్రీనివాస్
తాడేపల్లిగూడెం,
9912128967.




## కథల రచయితలకు ఆహ్వానం

గత రెండున్నార సంవత్సరాలుగా "ప్రజా మంటలు" జాతీయ దినపత్రికలో ప్రతిరోజూ ఒక పిల్లల కథను ప్రచురిస్తున్నవిషయం తెలిసిందే. రెండు తెలుగు రాష్ట్రాలలోని పేరున్న రచయితలతో పాటుగా, కొత్త రచయితలు, విద్యార్థులు కూడా తమ కథలను పంపుతున్నారు. ఒక రచన ప్రచురించడానికి కనీసం 20-30 రోజులు పడుతుందని గ్రహించండి. ప్రచురణ విషయంలో ఉత్తరప్రత్యుత్తరాలకు తావు లేదు. మీ రచనలను సబ్ స్క్రయిబ్ చేసుకొని www.prajamantalu.com లో ప్రతి రోజు చదువుకోండి. మీరు కూడా మీ కథలను హామీ పత్రంతో, ఈమెయిల్ కు పంపండి.
mantalukathalu@gmail.com

# ఐక్యత



భీంగల్ అనే గ్రామంలో నరసింహం అనే ఒక రైతు ఉన్నాడు. నరసింహంకి ఇద్దరు కొడుకులు. వాళ్ల పేర్లు భాస్కర్,పుష్కర్. చిన్నతనంలోనే తల్లి చనిపోయింది. తండ్రి నరసింహం వాళ్ళిద్దరినీ చాలా ప్రేమతో జాగ్రత్తగా పెంచాడు. భాస్కర్,పుష్కర్ లు కూడా చక్కగా చదువుకున్నారు. ఇద్దరూ చదువుకు తగిన ఉద్యోగాలు కూడ వెతుక్కున్నారు. చక్కగా తండ్రికి చేదోడుగా ఉంటూ రోజూ ఉద్యోగాలకు వెళ్లి వస్తున్నారు
పిల్లల మంచి నడవడి చూసి, ఆ ఊరి పక్క ఊళ్లలో నుంచే మంచి అమ్మాయిలని కూడ చూసి%ని%, భాస్కర్, పుష్కర్ ల పెళ్లి జరిపించాడు, నరసింహం బంధువులు స్నేహితుల సాయంతో.
కోడళ్ళు ఇద్దరు కూడా కలిసిమెలిసి ఉంటున్నారు. మామని కూడ ప్రేమగా చూసుకుంటున్నారు. కొంతకాలం తర్వాత నరసింహం బావమరిది,నరసింహం తమ్ముడు ఇద్దరూ కొన్ని రోజులు ఉండడానికి వచ్చారు. ఒక వారం పాటు అందరూ కలిసి హాయిగా కలిసి తినడాలు,మంచిచెడ్డలు మాట్లాడుకోవడం అన్ని చక్కగ జరిగినయి.
ఎనిమిదవ రోజు నుంచి నరసింహం తమ్ముడు భాస్కర్ నీ నరసింహం బావమరిది పుష్కర్ నీ వెనకేసుకొస్తూ మాటలు ఒకరిపై ఒకరు అనుకోవడం మొదలుపెట్టారు. ఇంకేముంది ఐపాయే%ా% చక్కని ఇంట్లో చిచ్చు పుట్టింది.
ఫలానా పంట భూమి పెద్దోడి పేరు మీదకే రాయి అన్నా అని నరసింహం తమ్ముడు చిన్నోడి పేరుమీదనే రాయి బావా అని బావమరిది ఇద్దరూ నరసింహం ఆలోచనలు పాడుచేయడమే కాకుండా పిల్లలు, కోడళ్ళు మధ్యన కూడ ఉన్న అనుబంధమైన, ఆత్మీయమైన వాతావరణాన్ని మొత్తమ్ చెడగొట్టారు.
పంచాయితీ ఊరి పెద్దల వద్దకు చేరింది. ఊళ్ళో పెద్ద మనుషులు నరసింహం అతని కొడుకులని కూచోబెట్టి అడిగారు. మీ మామ మీ బాబాయ్ మీతో ఎప్పటి నుంచి ఉంటున్నరు అని. వాళ్ళు పదిహేను రోజుల్నించి అన్నరు. వీళ్ళు రాకముందు మీరు ఎలా ఉన్నరు? అని పెద్దలు అడగ గానే అన్నతమ్ములిద్దరికి ఒక్కసారిగ కళ్ళు చెమర్చాయి.
ఊరి పెద్దలముందు తండ్రిని క్షమించమని అడిగి చక్కగ ఇంటికి వచ్చి బాబాయ్ ని మేనమామని దయచేసి మా ఇంటినుంచి వెళ్ళిపొమ్మని ఇద్దరు అన్నతమ్ములు చెప్పగనే చేసిన తప్పు ఒప్పుకొని వెళ్ళిపోయారు వాళ్ళిద్దరూ.
చెప్పుడు మాటలు చెప్పేవాళ్లు మనచుట్టూ ఏదో ఒక రూపంలోఎప్పుడూ ఉంటూనే ఉంటరు. మనం విజ్ఞతగా ఉంటేనే ఎంతో ముప్పునుంచి మన ఇంటిని,మన వాళ్ళని, మన ఐక్యతని తెలివిగా కాపాడుకోవచ్చు.

డా. భోజన్నగారి అనసూయ
నిజామాబాద్

## స్మార్ట్ నావిగేషన్ కోసం మ్యాప్ మై ఇండియాతో జత కట్టిన కీయ హైటెక్




**న్యూఢిల్లీ మే 05 (ప్రజా మంటలు) :** కీయా హైటెక్, స్మార్ట్ నావిగేషన్ కోసం భారతదేశం మ్యాప్ మై ఇండియాతో చేతులు కలిపింది. కియా కస్టమర్‌లు ఇప్పుడు సాధారణ మ్యాప్ అప్‌డేట్‌లు, యూజర్ ఫ్రెండ్లీ ఇంటర్‌ఫేస్, 4-వీలర్ పివోఐ లు మరియు అతుకులు లేని కేటగిరీ-ఆధారిత శోధన కార్యాచరణను పొందుతారు. భారతదేశంలోని ప్రముఖ ప్రీమియం మొబిలిటీ సొల్యూషన్స్ ప్రొవైడర్ అయిన కియా, దేశవ్యాప్తంగా ఉన్న కియా కస్టమర్‌లకు హైటెక్, స్మార్ట్ నావిగేషన్ సొల్యూషన్‌ను అందించడం కోసం మ్యాప్ మై ఇండియాతో తన సహకారాన్ని ప్రకటించింది. మై కీయా మరియు కీయా కంటెంట్ ప్లాట్‌ఫారమ్‌లతో అనుసంధానిం చబడి, ఈ వ్యూహాత్మక సహకారం వినియోగదారులకు డ్రైవింగ్ అనుభవాన్ని, ఖచ్చితమైన స్థాన సేవలతో పునర్నిర్వచించబడింది మరియు సమగ్ర స్థల శోధన ఫంక్షన్‌తో వినియోగదారులు తమ ప్రయాణాలను నమ్మకంగా నావిగేట్ చేయడానికి వీలు కల్పిస్తుంది. ప్లాట్‌ఫారమ్ యొక్క 4-వీలర్-నిర్దిష్ట ఆసక్తి పాయింట్ల శోధన, 450 వర్గాలకు పైగా విస్తరించి ఉంది, డీలర్‌షిప్‌లు మరియు సేవా కేంద్రాలు, ఇంధన స్టేషన్‌లు, ఆసుపత్రులు, హోటళ్లు, రెస్టారెంట్‌లు మరియు మరిన్నింటి వంటి ముఖ్యమైన సేవలను సులభంగా కనుగొనేలా చేస్తుంది.

అంతేకాకుండా, డ్రైవర్లు డ్రైవింగ్ చేస్తున్నప్పుడు స్పీడ్ లిమిట్ అలర్ట్‌లు, రియల్ టైమ్ ఇన్సిడెంట్ అప్‌డేట్‌లు (ఉదా., వాటర్ లాగింగ్, రోడ్ వర్క్‌లు, ట్రాఫిక్ జామ్‌లు) మరియు వాయిస్-గైడెడ్ నావిగేషన్ సపోర్ట్‌ను ఆనందిస్తారు. డైనమిక్ రియల్-టైమ్ సేఫ్టీ అలర్ట్‌లతో అనుబంధించబడిన ఈ ఫీచర్‌లు కస్టమర్ సేఫ్టీకి **కియా** అంకితభావాన్ని పునరుద్ఘాటిస్తాయి మరియు టెక్-ఎనేబుల్డ్ మెరుగైన డ్రైవింగ్ అనుభవాన్ని అందిస్తాయి.

ఇండియా చీఫ్ సేల్స్ ఆఫీసర్ మ్యూనగ సిక్ సోహం మాట్లాడుతూ, "కియాలో, మేము నిరంతరం ఆవిష్కరణలు మరియు కస్టమర్ సంతృప్తికి మా నిబద్ధతతో ప్రతిధ్వనించే భాగస్వామ్యాలను కోరుతున్నాము. మ్యాప్ మై ఇండియాతో మా సహకారం మా కొత్త-యుగం కస్టమర్లకు విఘాతం కలిగించే అనుభవాలను అందించడానికి అంకితమైన టెక్-ఫార్వర్డ్ బ్రాండ్‌గా మా స్థానాన్ని బలోపేతం చేస్తుంది.

**- కియా ఇండియా**

ఏప్రిల్ 2017లో, కియా ఇండియా అనంతపురం జిల్లాలో కొత్త తయారీ కేంద్రాన్ని నిర్మించడానికి భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందంపై సంతకం చేసింది. కియా ఆగస్టు 2019లో భారీ ఉత్పత్తిని ప్రారంభించింది మరియు 300,000 యూనిట్ల వార్షిక ఉత్పత్తి సామర్థ్యాన్ని కలిగి ఉంది. ఏప్రిల్ 2021లో, వినూత్న ఉత్పత్తులు మరియు సేవల మద్దతుతో వినియోగదారులకు అర్థవంతమైన అనుభవాలను అందించాలనే లక్ష్యంతో కియా ఇండియా తన కొత్త బ్రాండ్ ఐడెంటిటీ "మూవ్‌మెంట్ దట్ ఇన్‌స్పైర్స్"కు అనుగుణంగా తనను తాను పునర్నిర్మించుకుంది. కొత్త బ్రాండ్ గుర్తింపు కింద, %ఖఋ% కొత్త బెంచ్‌మార్క్‌లను సాధించడానికి మార్గాలను అన్వేషించడానికి మరియు వినియోగదారులను మరింతగా మరియు మరిన్ని చేయడానికి ప్రేరేపించడానికి బయలుదేరింది. ఇప్పటి వరకు, కియా ఇండియా భారతీయ మార్కెట్ కోసం ఐదు వాహనాలను విడుదల చేసింది - సెల్టోస్, కార్నివాల్, సోనెట్, కారెన్స్ మరియు ఈవి6 కియా ఇండియా తన అనంతపురం ప్లాంట్ నుండి 1.16 మిలియన్ల వాహనాల పంపకాలను పూర్తి చేసింది, ఇందులో 9.1 లక్షల దేశీయ అమ్మకాలు మరియు దాదాపు 2.5 లక్షల ఎగుమతులు ఉన్నాయి. భారతీయ రోడ్లపై దాదాపు 3.8 లక్షల కనెక్ట్ చేయబడిన కార్లతో, దేశంలోని కనెక్ట్ చేయబడిన కార్ లీడర్‌లలో ఇది ఒకటి. బ్రాండ్ 236 నగరాల్లో 522 టచ్‌పాయింట్‌ల విస్తృత నెట్‌వర్క్‌ను కలిగి ఉంది మరియు దేశవ్యాప్తంగా దాని పాదముద్రలను బలోపేతం చేయడంపై దృష్టి సారించింది.

# నాయకుల తీరు మారాలి



**- ప్రజాస్వామిక విలువలు పెరగాలి**

ఎన్నికలు దగ్గర పడే కొద్ది ప్రతి పార్టీ ప్రచారం ఉదృతం చేసింది. పాలక, ప్రతి పక్ష పార్టీలు పలు సంక్షేమ కార్యక్రమాలు గురించి చెబుతున్నారు. నాయకులు ఇంటింటికి తమ అనుచర గణం తో తిరుగుతున్నారు. వంగి వంగి నమస్కారాలు, చిరునవ్వుతో పలకరిస్తున్నారు. శత్రువులు మిత్రులు అవుతున్నారు. చెట్టా పట్టాల్ వేసుకు తిరుగుతున్నారు. ఇప్పుడు ప్రతి గృహాన్ని సందర్శించి ఓటు అడుగుతున్నారు బాగానే ఉంది. రేపు ఎన్నికలలో గెలిచిన తరువాత కూడ ప్రతి ఇంటికి వెళ్ళి కృతజ్ఞతలు చెప్పాలి. ఊహు అదేమి నాయకులకు పట్టదు. గెలిచిన తరువాత నువ్వెవరో, నేనెవరో అంటారు ఇది నగ్న సత్యం. మేము గెలిచిన మా పార్టీ అధికారం లోకి రాలే, అందుకు రాలేదు అనే సాకులు ఏ నాయకుడు చెప్పకూడదు. పార్టీ అధికారం లోకి వచ్చినా, రాకపోయినా గెలిచిన తరువాత ఇంటింటికి వెళ్ళి ప్రజలకు కృతజ్ఞతలు చెప్పాలి. పత్రికా ప్రకటనలలో గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు అని చెప్పరాదు. అది ప్రజలు హర్షించరు. మనం గెలిచాం. కాని మన పార్టీ అధికారం లో లేదు. అయిన మన ఊరుకోసం, మీ సమస్యలకోసం పోరాడతాం. పార్టీ అనే ముద్ర లేకుండా అర్హులైన వారందరికి సంక్షేమ పథకాలు అందేలా చూడాలి. అటువంటి వారే ప్రజా నాయకుడు /నాయకురాలు. ప్రజల కోసం పని చేసే నాయకుడు ఏ పార్టీలో ఉన్నా, స్వతంత్రంగా పోటీ చేసినా గెలుపు తథ్యం. అంతే కాని గెలిచిన తరువాత ముఖం చాటే యడం మంచి పద్ధతి కాదు. మరో విషయం ప్రజలు ఎన్నుకున్న అభ్యర్థి ప్రజలకు తెలియకుండా పార్టీ ఫిరా యించకూడదు. నువ్వు ఫలానా పార్టీ లో ఉన్నావ్ కనుక నీవు గెలిచావు. ఇప్పుడు నీ అవసరం కోసం పార్టీ ఫిరాయించావు. కనుక నీ ఎన్నిక చెల్లదు. అనే విధంగా ఎన్నికల చట్టం తేవాలి. లేకపోతే నీవు మళ్ళీ పోటీ చేసి గెలవాలి. నీ చిత్తశుద్ధి నిరూపించుకోవాలి. లేకపోతే ప్రజలను 'తిక్కోళ్లను 'చేసున్నట్లు అవుతుంది. ఈరోజు ఒక పార్టీ లో గెలిచి రేపు అధికారం లో ఉన్న పార్టీ లోకివెళ్లడం సమంజసం కాదు. ఇక్కడ నాయకుల తీరు మారాలి, ప్రవర్తన మారాలి. డబ్బు ఖర్చు పెట్టనిదే ఏ వరు గెలువరు. అందునా ఇప్పుడు నాయకులు ఓటర్లకు రహస్యంగా డబ్బు పంచే కార్యక్రమాలు చేస్తున్నారు. చాలా చోట్ల డబ్బు పోలీసులకు దొరికిన సందర్భాలు ఉన్నాయి. ఆ డబ్బు అంతా ఓటర్లకు గాలం వేయడానికే.
ఇంటిలో ఐదు ఓట్లు ఉంటే ఐదు వేలు, పది వేలు ఇవ్వడం, మరియు ఓటుకు ఇంత అని చెప్పడం సర్వ సాధారణముగా మారిపోయింది. మొత్తం వ్యవస్తే భ్రష్టు పట్టి పోయింది. నాయకులు ఎన్నికల ప్రచారానికి వస్తున్నారు అంటే డబ్బు ఏమైనా ఇస్తారో అని ఆశపడే వ్యక్తులు నేడు ఉన్నారు. అందుకే ఓటు అంత ఖరీదైంది.
నేడు డబ్బు పంచని అభ్యర్థి లేడు /పార్టీ లేదు. నిజాయితీగా ఓటు వేసే పౌరులు లేరు. అందరూ డబ్బుకు ఆశపడే వాళ్ళే. డబ్బు తీసుకోకుండా ఓటు వేసే వాళ్ళే నిజమైన ఓటర్లు. కొన్ని పార్టీ ల వాళ్ళు ఒక పేపర్ లో డబ్బులు చుట్టి బలవంతంగా ఇళ్లల్లోకి గిరవాటు వేసిన సందర్భాలు కూడ ఉన్నాయి. ప్రజల కోసం పాటు పడే వ్యక్తి, అందుబాటులో ఉండే వ్యక్తి, తమ సమస్య చెప్పుకోవడానికి వెళ్ళిన వ్యక్తి ని ఆప్యాయంగా మాట్లాడాలి. అతని సమస్యను పరిష్కరించాలి. సమయం లేదు మళ్ళీ కలువు అని విస విస వెళ్ళరాదు. ఇక్కడే నాయకులు తమ తీరు మార్చుకోవాలి. నువ్వు సమస్య తీరుస్తావో లేదో కాని సావ దానంగా వినాలి. అప్పుడు ప్రజలకు నమ్మకం కలుగుతుంది. మనకు డబ్బు ముఖ్యం కాదు. ప్రజల పక్షనా ఉన్న నాయకుడు కావాలి. కనుక ప్రజలు కూడ డబ్బు తీసుకోకుండా విజ్ఞతతో ఓటు వినియోగించు కోవాలి. నాయకులలోనే కాకుండ ప్రజలలో కూడ చైతన్యం రావాలి. ముందు ఏ పార్టీ వారు కాని నాయకులు కాని డబ్బు' ఎర ' వేయరాదు.ఫలానా పార్టీ వాళ్ళు అంత ఇచ్చినారు, మీరు ఎంత ఇస్తారు అని, ఎక్కువ డబ్బులు ఇచ్చిన వాళ్ళకే మా ఓటు అని బహిరంగంగా ప్రజలు చెప్పరాదు. అసలు డబ్బే మాకు వద్దు అని చెప్పాలి.నాటకులు కూడ ప్రజలకు డబ్బు ఆశ చూపరాదు. వాళ్ళు ఇస్తున్నారు మేము తీసుకున్నాం అనే ధోరణి పోవాలి. డబ్బు ఇచ్చే నాయకులను, పార్టీ వాళ్ళను తరిమి కొట్టాలి. అప్పుడే నాయకుల తీరు మారుతుంది.లేకపోతే "యధా రాజా తధా ప్రజా " అనే విధంగా ఉంటుంది.

. కనుమ ఎల్లారెడ్డి,
ఆస్టిన్, అమెరికా,93915 23027

# ఆంధ్రప్రదేశ్ తొలి ప్రధాన న్యాయమూర్తి కోకా సుబ్బారావు

## మే 6...కోకా సుబ్బారావు వర్ధంతి



రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

రాజ్యాంగ సంక్రమిత ప్రాథమిక హక్కులను, సవరించేందుకు చట్టసభలకు వీలులేదని, అలాగే చట్ట సభలకు (పార్లమెంట్ కి) కూడా ప్రాథమిక హక్కుల ఉల్లంఘన చేసే అధికారం లేదని చారిత్రాత్మక తీర్పులు వెలువరించిన న్యాయమూర్తి కోకా సుబ్బారావు.
కోకా సుబ్బారావు (జూలై 15, 1902 - మే 6, 1976) ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మొట్టమొదటి ప్రధాన న్యాయమూర్తి, తొమ్మిదవ సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి.

రాజమండ్రిలో 1902 జూలై 15న కోకా సుబ్బారావు విద్యావంతులైన వెలమ కుటుంబంలో జన్మించారు. ఆయన తండ్రి సుబ్రమణ్యేశ్వర నాయుడు కూడా రాజమండ్రిలో ప్రముఖ న్యాయవాదిగా పేరెన్నిక గన్నారు. తండ్రి చిన్నతనంలోనే మరణించారు. రాజమండ్రి ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో డిగ్రీ పొందిన తరువాత, మద్రాసు లా కాలేజీలో న్యాయశాస్త్రం చదివారు. అక్కడ మంచి క్రీడాకారునిగా రాణించారు. టంగుటూరి ప్రకాశం పంతులుకు జూనియరుగా ఉన్న తన మామయ్య పి. వెంకట రమణారావు నాయుడు వద్ద సుబ్బారావు జూనియర్ గా వృత్తి ప్రారంభించారు. .

వెంకట రమణారావు మద్రాసు ఉన్నత న్యాయస్థానంకు జడ్జిగా పదవోన్నతి పొందిన తర్వాత, సుబ్బారావు తన బావమరిది పి.వి.రాజమన్నార్ తో కలిసి ప్రాక్టీసు కొనసాగించారు. రాజమన్నార్ ఆ తరువాతి కాలంలో అడ్వకేట్ జనరల్, తర్వాత మద్రాసు ఉన్నత న్యాయస్థానం యొక్క ప్రధాన న్యాయమూర్తి అయ్యారు. వీరిరువురు ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలోని ముఖ్యమైన ప్రధాన కేసులన్నీ చేపట్టారు. 1948లో సుబ్బారావు బెంచికీ నియమించ బడ్డారు.

ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన తర్వాత రాజాజీ, సీనియర్ జడ్జి అయిన గోవింద మీనన్ ను 1954లో గుంటూరులో ఏర్పాటు కానున్న ఆంధ్ర రాష్ట్ర హైకోర్టుకు ప్రధాన న్యాయమూర్తిగా పంపాలను కున్నారు, అయితే ప్రకాశం పంతులు... హైకోర్టు ఏర్పాటును పర్యవేక్షించడానికి ప్రత్యేక అధికారిగా సుబ్బారావే కావాలని పట్టుబట్టిన కారణంగా గుంటూరులో హైకోర్టు ఏర్పాటు అయిన తర్వాత సుబ్బారావు ప్రధాన న్యాయమూర్తి అయ్యారు. 1956లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడినప్పుడు సుబ్బారావు హైదరాబాదు లోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు తొలి ప్రధాన న్యాయమూర్తిగా కొనసాగారు.

1954లో తిరుపతిలో శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం స్థాపన సమయంలో, సుబ్బారావు విశ్వ విద్యాలయపు తొలి సంచాలకులుగా నియమించ బడ్డారు. విశ్వ విద్యాలయల చట్టాన్ని సవరించి రాష్ట్ర గవర్నరుకు విశ్వవిద్యాలయాల సంచాలక పదవిని పునరుద్ధరించే వరకు సుబ్బారావు ఆ పదవిలో కొనసాగారు.

మద్రాసు హైకోర్టులో జడ్జిగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టులో ప్రధాన న్యాయమూర్తిగా పనిచేసిన తర్వాత 1958 జనవరి 31న ఆయన సుప్రీంకోర్టు జడ్జిగా నియమించ బడ్డారు. 1966 జూన్ 30న కోకా సుబ్బారావు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమితుడయ్యారు. ఆయన వ్రాసిన తీర్పులలో ప్రసిద్ధ గోలక్‌నాథ్ - పంజాబ్ రాష్ట్రం కేసు అత్యంత ప్రముఖమైనది. ఈ కేసులో భారత రాజ్యాంగం ఆపాదించిన ప్రాథమిక హక్కులను చట్టసభలు సవరించేందుకు వీలులేదని తీర్పునిచ్చారు. చట్ట సభలకు (పార్లమెంట్ కి) కూడా ప్రాథమిక హక్కుల ఉల్లంఘన చేసే అధికారంలేదని చారిత్రాత్మిక తీర్పులో పేర్కొన్నారు. ప్రధాన న్యాయవాది సుబ్బారావు, జస్టిస్ షా, సిక్రి, షిలత్, వైదియలింగంతో కూడిన ధర్మాసనం ఈ తీర్పుని ప్రకటించింది. అలా పౌరుల ప్రాథమిక హక్కుల భంగంకు సంబంధించిన కేసుల విషయం వచ్చినపుడల్లా కోకా సుబ్బారావు పేరు



గుర్తుకు రాక మానదు.

సుబ్బారావు భారత నాలుగవ రాష్ట్రపతి ఎన్నికలలో, ప్రతిపక్ష పార్టీల యొక్క ఏకగ్రీవ అభ్యర్థిగా పోటీ చేయటానికి వీలుగా 1967 ఏప్రిల్ 11న న్యాయమూర్తిగా పదవీ విరమణ చేశారు. అయితే ఆ ఎన్నికలలో జాతీయ కాంగ్రెస్ అభ్యర్థి అయిన జాకీర్ హుస్సేన్ చేతిలో ఓటమి చవి చూశారు.

సుబ్బారావు మే 6, 1976న బెంగుళూరులో మరణించారు. బెంగుళూరు విశ్వవిద్యాలయం ఆయనకు గౌరవ డాక్టరేట్ ఇచ్చి సత్కరించింది. సుమారు 55 ఏళ్ల తర్వాత మరో తెలుగు వ్యక్తి జస్టిస్ ఎన్వి రమణ కు ఈ అరుదైన అవకాశం లభించడం విశేషం.

## ఎన్నికల ప్రచారం చేసిన బిల్లా యాదగిరి



**వేలేర్ మే 05 (ప్రజామంటలు):** వేలేరు మండల కేంద్రంలోని గ్రామంలో ఆదివారం కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ మండల సమన్వయ కమిటీ సభ్యులు మరియు మాజీ కూడా డైరెక్టర్ బిల్లా యాదగిరి ఆద్వర్యంలో చేతి గుర్తుకు ఓటు వేయాలని కడియం కావ్య ని ఎంపీగా భారీ మెజారిటీతో గెలిపించాలని. ఆరు గ్యారెంటీల గురించి వివరించుతూ మహిళా కార్యకర్తలతో ఇంటింటికి బోట్టుపెట్టి ప్రచారం చేయడం జరిగింది. ఈ ప్రచారంలో బూత్ కమిటీ సభ్యులు, మహిళలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి తులం బంగారం ఎక్కడ పోయింది

**కాంగ్రెస్, బీజేపీ లకు ఓట్లు వేస్తే గోదాట్లో ఏసినట్టే**

**దేవుళ్ళ ఫోటో పెట్టుకొని బండి సంజయ్ ఓటు అడగడం సిగ్గుచేటు**

**మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు**





**భీమదేవరపల్లి మే 05 (ప్రజామంటలు):** కాంగ్రెస్, బీజేపీలకు ఓటేస్తే గోదావరిలో వేసినట్టే నని బిఆర్ఎస్ మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు కామెంట్ చేశారు. ఆదివారం ముల్కనూర్ లోని అంబేద్కర్ చౌరస్తాలో రోడ్ షోలో ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్, మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్, తక్కల్లపల్లి రవీందర్రావు లతో కార్నర్ మీటింగ్ లో పాల్గొన్నారు.

**"సీఎం దేవుళ్లపై ఒట్లు వేయడం సిగ్గుచేటు"**
రాష్ట్ర ముఖ్యం మంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చెయ్యమంటే దేవుళ్లపై ఒట్టేస్తున్నారని ఎద్దేవ చేశారు. వంద రోజుల్లోనే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి నూటయాభై రోజులైన కాంగ్రెస్ హామీలు ఏమయ్యాయని విమర్శించారు.

"మహాలక్ష్మి పేరుతో మహా మోసం"
ఎన్నికల్లో ప్రచారలో భాగంగా ఆదివారం ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద జరిగిన రోడ్ షోలో హరీష్ రావు ప్రసంగించారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ జూటా మాటలు చెప్పిందని అన్నారు. మహిళలకు

# అన్ని వర్గాల ప్రజల మద్దతు బీఆర్ఎస్ కే

**పద్మారావునగర్ లో బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్ ఓపెనింగ్**

**బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి పద్మారావుగౌడ్, ఎమ్మెల్యే తలసాని**



**సికింద్రాబాద్ మే 05 (ప్రజామంటలు):** సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని అన్ని వర్గాల ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి తమ సంపూర్ణ మద్దతును తెలియజేస్తున్నారని సికింద్రాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్, మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ లు అన్నారు. ఆదివారం పద్మారావు నగర్ లో బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల కార్యాలయాన్ని వారు ప్రారంభించారు. స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... గత పదేండ్ల కాలంలో సీఎం కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పనులే ఈ ఎన్నికల్లో తమను గెలిపించబోతున్నయన్నారు. పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఎక్కడికి వెళ్ళినా ప్రచారంలో ప్రజలు ఘన స్వాగతం పలుకుతూ తమ ప్రేమాభిమానాలను చాటుతున్నారని తెలిపారు. తన గెలుపుకోసం తీవ్రమైన ఎండలను సైతం లెక్క చేయకుండా ఇంటింటికి తిరుగుతూ విస్తృత ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ లు, మాజీ కార్పొరేటర్ లు, డివిజన్ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బన్సీలాల్ పేట కార్పొరేటర్ కుర్మ హేమలత లక్ష్మీపతి, డివిజన్ పార్టీ అధ్యక్షులు వెంకటేషన్ రాజు, పద్మారావు నగర్ ఇంచార్జి గుర్రం పవన్ కుమార్ గౌడ్, నాయకులు ఏసూరి మహేష్, శ్రీకాంత్ రెడ్డి, పుష్యంత్ రెడ్డి, రమణ, ముక్కా శ్రీనివాస్, అమృత, అనిత, కౌసల్య, దుర్గ పాల్గొన్నారు.

# పద్మశాలిలకు అండగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం

**పద్మశాలి సమాజం కాంగ్రెస్ పార్టీని గెలిపించాలి**

**మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్**

**దేశంలో రిజర్వేషన్లు ఉండకూడదనేది బీజేపీ సిద్ధాంతం**

**పాల్గొన్న మాజీ ప్రభుత్వ విప్ ఈరవత్రి అనిల్ కుమార్**







**జగిత్యాల మే 05 (ప్రజామంటలు):** పద్మశాలిలకు అండగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉంటుందని, పద్మశాలీ సమాజంకు కాంగ్రెస్ పార్టీతో సరైన గుర్తింపు గౌరవం లభిస్తుందన్నారు. పద్మశాలీలకు జీవన్ రెడ్డి ప్రతి కష్టంలో పాలుపంచుకుంతున్నారని తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఆత్మరాం ఫంక్షన్ హాల్లో నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి టి. జీవన్ రెడ్డి మద్దతుగా పద్మశాలి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న బాల్కొండ మాజీ ప్రభుత్వ విప్, తెలంగాణ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్ కుమార్ పాల్గొన్నారు.

**మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ...**
పద్మశాలీలకు ఎల్లప్పుడూ కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని, వారి అభ్యున్నతికి కృషి చేస్తానని పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని చేనేత సహకార సంఘం ను ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న సంఘం పద్మశాలిలకుదక్కేందుకు కృషి చేస్తానని మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ పేర్కొన్నారు. పద్మశాలి కళ్యాణ మండపం ఏర్పాటు కోసం టిఆర్ నగర్ లో 2 ఎకరాల నుండి 3 ఎకరాల స్థలాన్ని కేటాయింపు కోసం పార్లమెంట్ అభ్యర్థి జీవన్ రెడ్డి తో మాట్లాడి కళ్యాణ మండపం ఏర్పాటు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ, ఆలే నరేంద్రలు సమాజ హితం కోసం పనిచేసి రాష్ట్రంలో గొప్ప గుర్తింపు పొందారని అన్నారు. గత ప్రభుత్వం బిసి రిజర్వేషన్ ఉన్న మున్సిపల్ చైర్పర్సన్ పదవి ఉన్న రాజీనామా చేసారని వారు ఎందుకు ఉపయోగించుకోలేదో తెలియదని, తరువాత ఇతరులకు కట్టబెట్టారని బిసి పద్మశాలిలకు మున్సిపల్ చైర్పర్సన్ పదవి మళ్ళీ వారికే కేటాయించాలని కాంగ్రెస్ ప్రభుత్వం జీవన్ రెడ్డి విజ్ఞప్తి మేరకు బిసి రిజర్వేషన్లు కల్పించి జీవో తీసుకుని వచ్చి మున్సిపల్ చైర్పర్సన్ ఎన్నికల్లో మనకు సరైన గుర్తింపు లభించిందని హర్షం వ్యక్తం చేశారు. నిజామాబాద్ పార్లమెంట్ ఎన్నికలలో నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి ని గెలిపించాలని కోరారు.

**జీవన్ రెడ్డి మాట్లాడుతూ.....**
జగిత్యాలలో అనేక దేవాలయాలకు నిధులు మంజూరు చేశారని, కొంత మంది రాముడు పేరు చెప్పి ఓట్లు అడుగుతున్నారు. కొంత మంది ఒక్కపని చేసి నాలుగు పనులు చేశాం అని చెప్పుకోవడం తప్ప చేసింది ఏమీ లేదని అన్నారు. జగిత్యాల నియోజకవర్గ పరిధిలో బడి నుండి గుడి దాకా జీవన్ రెడ్డి హస్తం లేకుండా లేదని నియోజకవర్గ అభివృద్ధి లో జీవన్ రెడ్డి పాత్ర ఉందని తెలిపారు. పద్మశాలి సమాజం కాంగ్రెస్ పార్టీ కి అండగా నిలిచి మీ ఇంటి ఆడబిడ్డగా ఆశీర్వదించాలని కోరుతున్నా. జీవన్ రెడ్డి కి అండగా నిలవాలని పద్మశాలిలకు విజ్ఞప్తి చేశారు.

**ఈరవత్రి అనిల్ కుమార్ మాట్లాడుతూ....**
తెలంగాణ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన , మాజీ ప్రభుత్వ విప్ బాల్కొండ ఈరవత్రి అనిల్ కుమార్ మాట్లాడుతూ.... రాష్ట్రంలోని పద్మశాలీలకు, చేనేత వర్గానికి అండగా ఉండి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. పద్మశాలి విద్యార్థులకు హాస్టల్, కళ్యాణ మండపంకు ఏర్పాటుకు కృషి చేస్తామని తెలిపారు. దేశంలో రిజర్వేషన్లు ఉండకూడదనేది బీజేపీ, ఆర్ఎస్ఎస్ సిద్ధాంతం
మండల్ కమిషన్ బిల్ని వీపీ సింగ్ ప్రభుత్వం ప్రవేశపెడితే బీజేపీ కమండల్ యాత్ర చేసింది. రిజర్వేషన్ గురించి బీజేపీ నాయకుల మాటలను బేస్ చేసుకొని మాత్రమే రేవంత్ రెడ్డి విమర్శించారని గుర్తు చేశారు. దేశ వ్యాప్తంగా ఓబీసీలకు అన్యాయం జరుగుతుందని, దీన్ని గమనించిన రాహుల్ గాంధీ కుల గణన చేపట్టి దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చాడన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన ఫలితాలు తరహాలోనే దేశంలోనూ కాంగ్రెస్ పవర్లోకి వస్తుందని ధీమాను వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలు కాంగ్రెస్కు అండగా ఉంటారని వెల్లడించారు.

గల్ఫ్ దేశాల్లో నివసిస్తున్న ప్రవాసీయులకు సంక్షేమం:
గల్ఫ్ దేశాల్లో నివసిస్తున్న ప్రవాసీయుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. గల్ఫ్ దేశాల్లో మరణించిన తెలంగాణ పౌరులకు చెందిన కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షలు పరిహారం అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, టి. విజయ లక్ష్మి దేవేందర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొత్త మోహన్, కౌన్సిలర్లు అల్లే గంగా సాగర్, గుర్రం రాము, దాసరి లావణ్య, అనుమల్ల జయశ్రీ, పొలాస సర్పంచ్ గాజేంగి నందయ్య, పద్మశాలి ప్రధాన కార్యదర్శి తాటిపాముల వినోద్, మాజీ కౌన్సిలర్లు వీరబత్తిని శ్రీనివాస్, ఎలిగేటి నర్సయ్య, అనుమల్ల చంద్రం, పద్మశాలి నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



నిజామాబాద్ కాంగ్రెస్ ఎం.పి. అభ్యర్థి జీవన్ రెడ్డి కి మద్దతుగా జగిత్యాల పట్టణంలో ప్రచారం చేస్తున్న మాజీ కాంగ్రెస్ కౌన్సిలర్ అనుమల్ల చంద్రం, ఇతర నాయకులు, యువకులు



ఇండిపెండెంట్ కౌన్సిలర్ హనుమల్ల జయశ్రీ, భర్త రఘు కాంగ్రెస్ లో చేరి ఇంటింటికి తిరిగి నిజామాబాద్ ఎం.పి. అభ్యర్థి జీవన్ రెడ్డి గెలుపుకై ప్రచారం. వారితో పాల్గొన్న కొక్కుల గంగాధర్, కడకుంట్ల జయకృష్ణ తదితరులు

## కేంద్రంలో కూడా ప్రజాప్రభుత్వం.. ఏర్పాటు చేస్తాం

భూములకు పట్టాలు అందజేస్తామని తెలిపారు.అగ్నిపథ్ పథకాన్ని రద్దుచేసి శాశ్వత ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి అదిలాబాద్ జిల్లాను దత్తత తీసుకుని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తానని ఒత్తువేసి చెపుతున్నాని అన్నారు,జిల్లాలో మూతబడ్డ సిమెంట్ ఫ్యాక్టరీని తెరిపిస్తానని,అలాగే ప్రాణహిత, చేవెళ్ల ప్రాజెక్టు పనులు పూర్తి చేసి లక్ష న్నర ఎకరాలకు సాగునీరు అందించి వ్యవసాయ భూములను సస్యశ్యామలం చేస్తామని అన్నారు.రాముడు పేరు చెప్పి ఓట్లు అడిగే బీజేపీ పార్టీకి ఓట్లు వేయడం దండగ అని అన్నారు. అభివృద్ధి చేసే కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి ఆదివాసీ మహిళా ఆత్రం సుగునక్క ను గెలిపించాలని కోరారు.70 ఏళ్ల తర్వాత మన జిల్లా నుండి ఒక మహిళకు సోనియమ్మ టికెట్ ఇచ్చి పార్లమెంట్ కు పంపమని మన జిల్లా ప్రజలకు అవకాశం ఇచ్చిందని ఈసదవకాశాన్ని మనమందరం వినియోంచుకొని సుగునక్క ను భారీ మెజారిటీతో గెలిపించి సోనియమ్మ కు కానుకగా ఇవ్వాలని కోరారు.. ఈకార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ మంత్రి సీతక్క, ఖానాపూర్ శాసనసభ్యుడు బొజ్జు పటేల్,మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి,అద్దంకి దయాకర్,ప్రో,కోదండరాం, తదితరులు ప్రసంగించారు.

# దేశంలో రిజర్వేషన్ల పరిమితి ఎత్తేస్తాం:రాహుల్ గాంధీ

కానీ రాజ్యాంగాన్ని ఎవరూ మార్చాలేరని రాహుల్ గాంధీ తేల్చి చెప్పారు. తెలంగాణలో కులగణన చేస్తున్నామని, కేంద్రంలో అధికారంలోకి వచ్చాక దేశమంతా తప్పకుండా కుల గణన చేపడతామని ప్రకటించారు. ఈ సర్వేతో దళితులు, ఓబీసీల ఆర్థిక పరిస్థితి తెలుస్తుందని, కుల గణనతో అసలు వాస్తవాలు వెలుగులోకి వస్తాయన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీల అభ్యునతికి కాంగ్రెస్ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రస్తుతం ఉన్న 50 శాతం రిజర్వేషన్ల పరిమితిని ఎత్తేస్తామని ప్రకటించారు. కుల గణన ద్వారా రిజర్వేషన్లు 50 శాతం కంటే ఎక్కువ పెంచుతామని తెలిపారు. సెంటర్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పేద కుటుంబాల జాబితాను తయారు చేస్తామని, పేద కుటుంబాలకు చెందిన వారి ఖాతాల్లో లక్ష రూపాయలు వేస్తామని హామీ ఇచ్చారు. సంపన్న వర్గాల కోసమే మోడీ ప్రభుత్వం పని చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం దేశంలోని 22 కుటుంబాల బాగు కోసమే బీజేపీ పని చేస్తోందని నిప్పులు చెరిగారు. దేశ సంపదను అదానీ, అంబానీలకు దోచి పెడుతున్నారని ఫైర్ అయ్యారు. అదానీ, అంబానీకి చెందిన తీరూ.16 లక్షల కోట్ల రుణాలను మాఫీ చేశారు. కానీ రైతులకు రుణమాఫీ చేయలేదని మండిపడ్డారు.

ఉద్యోగం వచ్చిన సంవత్సరంలో లక్షల రూపాయలు ఖాతాల్లో వేస్తామని మాటిచ్చారు. పెద్ద కంపెనీల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీకి చెందిన వారు ఉండరని తెలిపారు. పేద కుటుంబాల ఖాతాల్లో లక్ష రూపాయలు : కేంద్రంలో అధికారంలోకి రాగానే ఉపాధి హామీ కింద రోజుకు రూ.400 ఇస్తామని హామీ ఇచ్చారు. మహిళలు బయట పని చేసిన తర్వాత కూడా ఇంట్లో పని చేస్తున్నారని ఆవేదన చెందారు. తెలంగాణలో మహిళలు 16 గంటలు పని చేస్తున్నారని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పేద కుటుంబాల జాబితాను తయారు చేస్తామన్నారు. పేద కుటుంబాలకు చెందిన వారి ఖాతాల్లో లక్ష రూపాయలు వేస్తామని పేర్కొన్నారు. ఉద్యోగాలు సాధించిన వారి ఖాతాల్లో నెలకు రూ.8,500, ఏడాదిలో లక్ష రూపాయాలు వేస్తామన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రైతులకు రుణమాఫీ చేస్తామని స్పష్టం చేశారు. రైతులకు కనీస మద్దతు ధర ప్రకటిస్తామని రాహుల్గాంధీ ప్రకటించారు. "కాంగ్రెస ప్రభుత్వం అధికారంలోకి రాగానే పేద కుటుంబాల జాబితాను తయారుచేస్తాం. పేద కుటుంబాలకు చెందిన వారి ఖాతాల్లో లక్ష రూపాయలు వేస్తాం. కేంద్రంలో అధికారంలోకి రాగానే ఉపాధి హామీ కింద రోజుకు రూ.400 ఇస్తాం.

నిరుద్యోగులకు పక్కాగా ఉద్యోగం వచ్చే విధంగా ప్రణాళిక రూపొందిస్తాం. కోట్ల మంది యువతకు లబ్ధి చేకూరుతుందని చెబుతున్నా. ప్రభుత్వం, ప్రైవేటు సంస్థల్లో ఉద్యోగం వచ్చేలా కృషి చేస్తాం. ఉద్యోగం వచ్చిన సంవత్సరంలో లక్ష రూపాయలు ఖాతాల్లో వేస్తాం." అని అన్నారు.తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ గ్యారంటీలను ఇచ్చామని, వాటిని పూర్తిగా అమలు చేస్తున్నామని కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ తెలిపారు. బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తారని ఆరోపించారు. దాంతో పాటు రిజర్వేషన్లు రద్దు చేస్తారని అన్నారు. పేదల హక్కులను హరించి, పెద్దలకు ప్రయోజనం చేకూర్చడమే కమలం పార్టీ లక్ష్యమని మండిపడ్డారు. ఆదిలాబాద్ లోక్సభ నియోజకవర్గంలోని నిర్మల్లో కాంగ్రెస్ నిర్వహించిన జనజాతర సభకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ప్రస్తుత ఎన్నికలు రెండు సమూహాల మధ్య జరుగుతున్నాయని రాహుల్ గాంధీ అన్నారు. ఒకవైపు రాజ్యాంగాన్ని రక్షించే కాంగ్రెస్ ఉంటే, మరోవైపు భారత రాజ్యాంగాన్ని మార్చే సమూహం ఉందని పేర్కొన్నారు. రాజ్యాంగం ద్వారానే దేశ ప్రజలకు స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నారని, హక్కులు సంక్రమించాయని చెప్పారు.

## ఐదు నెలల్లోనే ఆరులో ఐదు గ్యారెంటీలు అమలు చేశాం: రేవంత్

కాంగ్రెస్ వచ్చిన ఐదు నెలల్లోనే ఆరులో ఐదు గ్యారెంటీలు అమలు చేశామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేశామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఆరు గ్యారెంటీలు అమలు చేయలేదని కేటీఆర్ అంటున్నారని, కేటీఆర్ చీరకట్టుకుని ఆర్టీసీ బస్సు ఎక్కితే హామీలు అమలు గురించి తెలుస్తుందని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. కారు రిపేర్కు వెళ్లిందని బీఆర్ఎస్ నేతలు అంటున్నారని, షెడ్డుకు వెళ్లిన కారును జుమ్మేరాత్ బజార్?లో తూకానికి అమ్మాల్సిందేనని దుయ్యబట్టారు. పౌరుషానికి, పోరాటానికి మహబూబ్?నగర్ నడిగడ్డ బిడ్డలు పెట్టింది పేరని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మాట ఇస్తే కచ్చితంగా నిలబెట్టుకునే వారు పాలమూరు వాసులని ఆయన తెలిపారు. మహబూబ్నగర్, నల్గొండలో కాంగ్రెస్ జెండా ఎగురువేస్తామని స్పష్టం చేశారు. పాలమూరు– రంగారెడ్డి పూర్తి చేసేందుకు ప్రజలంతా కాంగ్రెస్కు అండగా నిలబడాలని ప్రజలకు పిలుపునిచ్చారు. డీకే అరుణను జడ్పీటీసీ, ఎమ్మెల్యే, మంత్రిని చేసింది కాంగ్రెస్సేనని పేర్కొన్నారు. డీకే ఆరుణ కాంగ్రెస్ పార్టీని అడ్డం పెట్టుకుని వేల కోట్లు సంపాదించారని ఆరోపించారు.రైతుభరోసా నిధులు ఇంకా రైతుల ఖాతాలో జమకాలేదని కేసీఆర్ అంటున్నారని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. జోగులాంబ సాక్షిగా మే 9 లోపు రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలో వేస్తామని ఆయన స్పష్టం చేశారు. అదేవిధంగా హరీశ్ రావు రైతులకు రుణమాఫీ చేయలేదని అంటున్నారని, రాబోయే పంద్రాగస్టు లోపల రూ.2లక్షల రుణమాఫీ చేసి చూపిస్తామని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ను ఓడించేందుకు బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటయ్యారని ఆయన ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దించాలని కుట్ర చేస్తున్నారన్నారని సీఎం రేవంత్ పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల సెమీఫైనల్స్లో కేసీఆర్ను ఓడించామని, మే 13న జరిగే ఫైనల్స్లో బీజేపీని ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈపార్లమెంట్ ఎన్నికలు తెలంగాణ వర్సెస్ గుజరాత్గా మారాయని, ప్రజలంతా కాంగ్రెస్ పార్టీకే ఓటు వేసి తెలంగాణను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. "కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఐదు నెలల్లోనే ఆరులో ఐదు గ్యారెంటీలు అమలు చేశాము. ఆరు గ్యారెంటీలు అమలు చేయలేదని కేటీఆర్ అంటున్నారని, కేటీఆర్ చీరకట్టుకుని, ఆర్టీసీ బస్సు ఎక్కితే హామీలు అమలు గురించి తెలుస్తుంది. కారు రిపేర్?కు వెళ్లిందని బీఆర్ఎస్ నేతలు అంటున్నారు. షెడ్డుకు వెళ్లిన కారును జుమ్మేరాత్ బజార్?లో తూకానికి అమ్మాల్సిందే" అన్నారు.